


5





సమావేశంలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

- ప్రపంచ స్థాయి నగర నిర్మాణం
- నిర్దిష్ట కాల పరిమితితో రాజధాని అభివృద్ధి
- సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవ సభలో సీఎం చంద్రబాబు నాయుడు





ఆధునిక వనరులతో.. అమరావతిని నెంబర్ వన్ సిటీగా చేసే బాధ్యత నాది. నిర్దిష్ట కాల పరిమితి పెట్టుకుని అమరావతిని అభివృద్ధి చేస్తా. ప్రపంచస్థాయి నగరాల్లో ఉండే సదుపాయాలు కల్పిస్తాను. భూగర్భ విద్యుత్ లైన్లతో అద్భుత నగరాన్ని రెండేళ్లలో సాక్షాత్కరించి రాష్ట్ర ప్రజలకు అందిస్తా. మహిళలు రాజధానిని కాపాడి, నిలబెట్టారు. వారి స్ఫూర్తితో అమరావతిని అద్భుత నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాను.

- ముఖ్యమంత్రి చంద్రబాబు

ఆధునికంగా.. అమరావతి



అధికారులతో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

గుంటూరు, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం తాళ్లాయపాలెంలో 400/220 కేవీ సబ్‌స్టేషన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురువారం ప్రారంభించారు. ఫొటోగ్యాలరీని పరిశీలించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించి సబ్‌స్టేషన్‌ను పరిశీలించారు. అనంతరం అక్కడి నుంచే వివిధ జిల్లాల్లో ఏర్పాటు చేసిన సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌మిషన్ లైన్ల ప్రారంభోత్సవాలు, 15 ప్రాంతాల్లో సబ్‌స్టేషన్లకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. 2014లో రాజధాని అవసరాల కోసం తాళ్లాయపాలెంలో సబ్‌స్టేషన్‌కు శ్రీకారం చుట్టగా ఐదేళ్ల వైసీపీ విధ్వంసక పాలనలో అది మరుగున పడిపోయిందన్నారు. అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లో తిరిగి దానిని పూర్తిచేసి ప్రారంభించామన్నారు. రూ.509 కోట్లతో ఏర్పాటు చేసిన సబ్‌స్టేషన్‌తో సీఆర్డీఏ భవిష్యత్ అవసరాలతో పాటు రాజధానిలోని పారిశ్రామిక అవసరాలు కూడా తీరుతాయన్నారు. గన్నవరం సబ్‌స్టేషన్‌తో రైతులకు విద్యుత్ అందజేయడం తోపాటు, అంతర్జాతీయ

(మిగతా 8వ పేజీలో...)

జీజీహెచ్‌ని ప్రైవేట్ సూపర్ స్పెషాలిటీలా తీర్చిదిద్దుతాం

- కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

మంగళగిరి క్రికెట్ స్టేడియం రూపురేఖలు మారుస్తాం

- ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్

జమిందారీ వ్యవస్థ రద్దుకు పోరాడిన ఎన్జీ రంగా

- వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

6



రేషన్ దందాపై మంత్రి నజర్

- సత్తెనపల్లి, మేడికొండూరు, వట్టిచెరుకూరుల్లో తనిఖీలు
- పలు మిల్లులు.. బియ్యం నిల్వల సీజ్.. కేసుల నమోదుకు ఆదేశాలు
- పేరేచర్లలో ఓ రైస్ మిల్లులోనే ఎండీయూ వాహనాన్ని గుర్తించిన మనోహర్



పేరేచర్ల: విఘ్నేశ్వర రైస్ మిల్లు ఆవరణలో దాచి ఉంచిన బియ్యం సరఫరా వాహనాన్ని తనఖీ చేస్తున్న మంత్రి నాదెండ్ల



పేరేచర్ల: వెంకటేశ్వర ట్రేడర్స్ రైస్‌మిల్లులో సీఎంఆర్ రైస్ బ్యాగ్ టాగ్‌లను దహనం చేసిన వైనాన్ని పరిశీలిస్తున్న మంత్రి నాదెండ్ల

సత్తెనపల్లి, మేడికొండూరు, గుంటూరు, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): రేషన్ బియ్యం బ్లాక్‌మార్కెట్ దందాపై పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టి సారించారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి, గుంటూరు జిల్లా మేడికొండూరు, వట్టిచెరుకూరు మండలాల పరిధిలో గురువారం రాత్రి మంత్రి ఆకస్మికంగా తనిఖీలు చేశారు. టార్చ్‌లైట్ల వెలుగుల్లో పలు మిల్లుల్లో తనిఖీలు చేసి రేషన్ బియ్యం నిల్వలను గుర్తించి కేసుల నమోదుకు ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో పేదల బియ్యం బ్లాక్ మార్కెట్ గుట్టు మంత్రి తనిఖీలతో రట్టయింది. వెయ్యి క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. సత్తెనపల్లిలోని రామలింగేశ్వర ట్రేడర్స్ రైస్‌లో వందలకొద్దీ రైస్ బ్యాగుల్లో చౌక బియ్యం నిల్వలను గుర్తించారు. దాదాపు 100 టన్నుల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆ విషయమై స్థానిక తహసీల్దారు చక్రవర్తిని ప్రశ్నించారు. జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రతి బ్యాగ్‌ని పరిశీలించి క్రిమినల్ కేసు నమోదు చేయాలని, సీజ్ చేయాలని మంత్రి ఆదేశించారు. సీతారామాంజనేయ సాయి, గణేష్ రైస్ మిల్లు ఫ్లోర్, శ్రీదేవి ట్రేడర్స్, రావు రైస్ మిల్లు ఫ్లోర్, సత్తెనపల్లి మండలం కొమెరపూడి రైస్ మిల్లు, సుబ్రహ్మణ్యేశ్వర రైస్ మిల్లుల్లో మంత్రి తనిఖీలు చేశారు.

తొలుత పిచ్చాపాటిగా మాట్లాడి ఆరా..


తనిఖీల్లో భాగంగా తొలుత సత్తెనపల్లికి వచ్చిన మంత్రి మనోహర్ తొలుత రోడ్డు పక్కన కారు ఆపి ఓ బడ్డీ కొట్టు వద్ద సామాన్యుడిలా టీ తాగారు. అక్కడ

(మిగతా 8వ పేజీలో...)

వైసీపీకి సుచరిత గుడ్ బై

- జగన్‌కి చెప్పి వచ్చిన మాజీ హోంమంత్రి
- తాడికొండకు కొత్త ఇన్‌చార్జ్ కోసం అన్వేషణ

8



10న చెస్ ఛాంపియన్ షిప్ పోటీలు

గుంటూరు(తూర్పు), నవంబరు 7(ఆంధ్రజ్యోతి): ది ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ (ఏ పీ సీ ఏ), శ్రీ ఆనంద్ చెస్ వింగ్స్ (ఎస్ ఏ సీ డబ్ల్యు) సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 10న ఆదివారం స్థానిక పట్టాభిపురం, డీఆర్ఎమ్ కార్యాలయంలో రాష్ట్ర బాల, బాలికల చెస్ ఛాంపియన్ షిప్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఎమ్ గోపీనాథ్ తెలిపారు. 2వ తరగతి నుంచి ఇంటర్‌మీడియట్ వరకు బాల, బాలికల విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విజేతలకు బాలల దినోత్సవం రోజున పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 9703049378 నంబరులో సంప్రదించాలని సూచించారు.



ఏఎన్‌వీ లోహిత్ (100 పరుగులు), నౌనిహాల్ (5 వికెట్లు)

హిమాచల్‌ప్రదేశ్‌పై ఆంధ్రా భారీ స్కోరు

మంగళగిరి సిటీ, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి ఏసీఏ అంతర్జాతీయ క్రికెట్ మైదానంలో జరుగుతున్న అండర్-19 కూచ్ బెహర్ ట్రోఫీలో భాగంగా ఆంధ్రా జట్టు హిమాచల్‌ప్రదేశ్‌పై భారీ స్కోరు సాధించింది. 374 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో రెండో రోజు బ్యాటింగ్ దిగిన ఆంధ్రా జట్టు 155 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 615 పరుగులు చేసి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. తొలిరోజు ఆంధ్రా బ్యాటర్లు ఇద్దరు సెంచరీలు సాధించగా, రెండో రోజు ఏఎన్‌వీ లోహిత్ 121 బంతుల్లో 3 సిక్సర్లు, 7 ఫోర్లతో వంద పరుగులు సాధించి నాటౌట్‌గా నిలిచాడు. కే.రేవంత్ 72, టీ.వరుణ్ సాత్విక్ 68 పరుగులతో రాణించారు. హిమాచల్‌ప్రదేశ్ బౌలర్ ఆర్.నౌనిహాల్ 54 ఓవర్లలో 198 పరుగులు ఇచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన హిమాచల్‌ప్రదేశ్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 25 ఓవర్లలో ఒక్క వికెట్ నష్టానికి 50 పరుగులు చేసింది. అర్పిత్ సింగ్ 26 పరుగులతో క్రీజులో వున్నాడు. మరో రెండు రోజులు ఆట మిగిలివుంది.

జమిందారీ వ్యవస్థ రద్దుకు పోరాడిన ఎన్జీ రంగా

● వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

తాడికొండ, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్యం రాకముందు, వచ్చిన తర్వాత దేశంలో జమీందారి వ్యవస్థను రూపుమాపేందుకు పోరా టాలు చేసి ఆ వ్యవస్థను రద్దు చేసిన వ్యక్తి ఆచార్య ఎన్జీ రంగా అని వ్యవ సాయ శాఖ మంత్రి కే అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఎన్జీ రంగా 124వ జయంతి సందర్భంగా ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యా లయంలో గురువారం ఆయన జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిం చారు. తొలుత ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సభకు మాజీ ఎంపీ యలమంచిలి శివాజీ అధ్యక్షత వహించారు. మంత్రి మాట్లాడుతూ రైతు బాంధవుడు, ఉపాధ్యాయుడు, రచయిత, ఉత్తమ పార్లమెంటేరియన్ అయిన రంగాను ఉత్తరాంధ్ర ప్రజలు ఆదరించారని అన్నారు. అధునాత విధానంతో వ్యవసాయ చేయ లని రంగా ఆలోచనలు చేశారని గుర్తుచేశారు. రంగా ఆశయాలకు అనుగుణంగా రైతులకే కాకుండా కౌలు రైతులకు కొత్త చట్టాన్ని తీసుకు వస్తు న్నామని, కౌలు రైతుల సలహాలు, రైతు సంఘాలతో చర్చించి కౌలు రైతు చట్టాలను రూపొందిస్తామని అన్నారు. విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు అధునాత వంగడాలను కని పెట్టాలని సూచించారు. రాష్ట్రానికి జాతీయ వ్యవసాయ విశ్వ విద్యాలయాన్ని తీసుకు వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. విశ్వ విద్యా లయం భవనాలు త్వరలోనే పూర్తి చేసుకొని ఎన్.జీ.రంగా కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో గడచిన ఐదేళ్లలో వ్యవసాయ రంగాన్ని నిర్లిప్తితం చేశారని, ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని ప్రోత్సహించి, పూర్వవైభవం తీసుకురావటానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోందని చెప్పారు. డ్రోన్ టెక్నాలజీతో వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పు వచ్చిందని, ఏపీలో వీటిని వినియోగించి వ్యవసాయం చేసేందుకు సిద్ధం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో పాటు బ్యాంకులు లోన్లు ఇచ్చే విధంగా డ్రోన్ల వినియోగాన్ని రైతులకు అందించటానికి ప్రభుత్వం కృషి చేస్తోం దని, రాష్ట్రంలో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయాన్ని చేసే విధంగా అధికారులకు అదేశాలు జారీ చేశామన్నారు. ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ భూస్వాముల వద్దే కాదు అందరి దగ్గర భూములు ఉండాలని పోరాడిన వ్యక్తి ఎన్జీ రంగా అని కొనియాడారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల ఆంజనేయులు మాట్లాడుతూ దేశ జీడీపీలో వ్యవసాయ రంగ భాగాన్ని పెంచేదిశగా ప్రణాళికలు రచించాలని సూచించారు. అనంతరం అభ్యుదయ రైతు నెక్కంటి సుబ్బారావు, అత్తలూరి ఆర్గానిక్స్ మేనేజింగ్ డైరెక్టర్ సురేంద్రబాబును సన్మానించారు. ఎన్జీ జీవిత చరిత్ర పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వీసీ డాక్టర్ ఆర్. శారదా జయలక్ష్మీదేవి, రిజిస్ట్రార్ డాక్టర్ జీ. రామ చంద్రరావు, డాక్టర్ పీ.వీ. సత్యనారాయణ, రైతు నేస్తం వై.వెంకటేశ్వరరావు, రంగ ట్రస్టు సభ్యులు కిషోర్‌బాబు, సజ్జ హేమలత తదితరలు పాల్గొన్నారు.



ఎన్జీ రంగాపై రచించిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

టోల్ గేట్ ఛార్జీలు, గ్రీన్ ట్యాక్స్ భారంగా మారాయి

● లారీ సప్లయర్ ముసుగులో వైసీపీ నేత ఇబ్బంది పెడుతున్నాడు

● నార్త్ ఈస్టు లారీ ఓనర్స్ అసోసియేషన్

గుంటూరు, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): పది రోజుల క్రితం పెరిగిన టోల్‌గేట్ల ఛార్జీలు, అంతకుముందే కేంద్రం పెంచిన గ్రీన్ ట్యాక్స్ తమకు భారంగా మారాయని నార్త్ ఈస్టు లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. గురువారం ఉదయం ఆటోనగర్‌లోని అసోసియేషన్ కార్యాలయంలో సంఘం నాయకులు, సభ్యులు సమావేశమయ్యారు. తమ అసోసియేషన్‌పై కావాలని కొంతమంది వైసీపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని వారు ఖండించారు. ఈశాన్య రాష్ట్రాలకు లారీల రవాణ సాఫీగా సాగిపోతున్న తరుణంలో వైసీపీ నాయకుడు ఒకరు బయట నుంచి లారీలను తీసుకొచ్చి పెడతానని మిర్చి వ్యాపారులకు చెబుతూ తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. గత 16 ఏళ్లగా బీహార్, అస్సాం, పశ్చిమ బెంగాల్‌కు యూనియన్ ద్వారా లారీలను సరుకు రవాణకు పంపిస్తున్నామన్నారు. దీని వలన లారీ యజమానులంతా సంతోషంగా ఉన్నారని చెప్పారు. టోల్‌ట్యాక్స్ వలన ఇప్పుడు ఒక్కసారిగా రూ. 10 వేల భారం ఒక ట్రిప్పునకు పడుతున్నది. గ్రీన్ ట్యాక్స్ గతంలో రూ. 300 ఉండేది. అది నేడు రూ. 20 వేలకు పెరిగింది. టైర్లు, స్పేర్‌పార్టులు, ఇతర రాష్ట్రాల్లో పెనాల్టీలు, లారీ డ్రైవర్, క్లీనర్ల వేతనాలు పెరిగాయి. దీని వలన ఈశాన్య రాష్ట్రాలకు ఒక ట్రిప్పు వెళ్లాలంటే కనీసం రూ. 1.60 లక్షలకు పైగా కిరాయి ఉంటేనే లారీ యజమానికి నష్టం ఉండదన్నారు. ఇవేమి పట్టించుకోకుండా వైసీపీ నేత రూ. 1.40 లక్షలకే తాను లారీలను సప్లై చేస్తానని చెబుతూ అనారోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టిస్తున్నాడన్నారు. దీనిపై తాము కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు నజీర్ అహ్మద్, మాధవి, కలెక్టర్‌ని కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు.

యువత తమకు ఏం కావాలో స్పష్టంగా తెలుసుకోవాలి

● వ్యక్తిత్వ వికాస నిపుణుడు కెవీ ప్రదీప్



మాట్లాడుతున్న ప్రదీప్

గుంటూరు(విద్య),నవంబరు 7(ఆంధ్రజ్యోతి): యువత జీవితంలో తమకు ఏం కావాలో స్పష్టత ఉండాలని వ్యక్తిత్వ వికాస నిపుణులు, సినీ,టీవి నటులు కేవీ ప్రదీప్ అన్నారు. వడ్లమూడిలోని విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో గురువారం బీటెక్ విద్యార్థుల కోసం 'టేక్ అఫ్ టు టేక్ ఓవర్' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విలువలు, బలం, వైఖరి,నైపుణ్యాలు,జ్ఞానం అనే ఐదు లక్షణాలు విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. చివరి సంవత్సరంలో క్యాం పస్ డ్రైవ్‌లో ఉద్యోగం సాధిస్తే ఒత్తిడి తగ్గుతుందని, ఇందుకు ఎంతో కృషి భావ వ్యక్తీకరణ అవసరమని అన్నారు. కార్యక్రమంలో వీసీ ఆచార్య పీ నాగభూషణ్, డీన్‌లు పాల్గొన్నారు.

లా సెట్ అడ్మిషన్ల రిపోర్టింగ్ గడువు నేటి వరకు పెంపు

పెదకాకాని, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఏపీ లా సెట్-2024 ప్రవేశాలకు సంబంధించి సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కళాశాలలో రిపోర్ట్ చేసే గడువు తేదీని ఒక రోజు పొడిగించినట్లు లా సెట్ అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ బీ సత్యనారాయణ గురువారం తెలిపారు. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 7వ తేదీతో ముగిసిందని, విద్యార్థుల కోరిక మేరకు 8 వరకు గడువు పొడిగించినట్లు పేర్కొన్నారు. ఎవరైన లా సెట్ విద్యార్థులు కళాశాలల్లో రిపోర్ట్ చేయనట్లయితే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు ఏపీ లా సెట్ వెబ్ సైట్ ను చూడాలని సత్యనారాయణ పేర్కొన్నారు.

పగలు బాడుగకు - రాత్రి చోరీలకు

● నిందితుడు అరెస్టు ● రూ. 7.50 లక్షల చోరీ సొత్తు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న సొత్తును, నిందితుడి వివరాలను తెలుపుతున్న సీఐ రమేష్‌బాబు, ఎస్సై ప్రకాశరావు

తెనాలి మారీసుపేట, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): కారులో బాడుగకు దించుతానంటూ ప్యాసింజర్లను నమ్మించి రాత్రులు చోరీలను చేస్తున్న నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక త్రీటౌన్ పోలీసు స్టేషన్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నిందితుడి వివరాలను సీఐ రమేష్‌బాబు వెల్లడించారు. రమేష్‌బాబు మాట్లాడుతూ విజయవాడకు చెందిన గుదే హరీష్ కుమార్ బాడుగకు కారు నడుపుతూ ప్యాసింజర్లను ఇంటి వద్ద దించుతూ నమ్మకంగా వారితో పరిచయం పెంచుకుంటాడు. ఈ క్రమంలో తెనాలి బాలాజీరావు పేటకు పలుమార్లు బాడుగకు వస్తు ఆ ప్రాంతంలో ఇంటికి తాళాలు వేసిన వాటిని గుర్తిస్తాడు. రాత్రి సమయంలో అదే ఇంటికి వెళ్లి తాళాలను పగలగొట్టి చోరీలకు పాల్పడుతుంటాడు. గత సంవత్సరం నుండి బాలాజీరావు పేటలో చోరీలు జరుగుతున్నాయని బాధితులు స్టేషన్‌లో ఫిర్యాదులు చేశారు. దీనిపై ప్రత్యేక టీంతో కేసును దర్యాప్తు చేయగా బాడుగకు వచ్చిన కారుడ్రైవరే చోరీలకు పాల్పడుతున్నాడని తేలింది. ఇదే క్రమంలో బుధవారం బాలాజీరావు పేటలో చోరీకి ప్రయత్నిస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని నిందుతుడిని అదుపులోకి తీసుకొని విచారించినట్లు సీఐ తెలిపారు. అదే ప్రాంతంలో ఐదు ఇళ్లల్లో అతడే చోరీలు చేసి సూమారు 100 గ్రాముల బంగారు ఆభరణాలు, 554 గ్రాముల వెండి వస్తువులు వాటి మొత్తం విలువ సుమారు రూ.7.50 లక్షలు వాటిని రికవరీ చేసి నిందుతుడిని కోర్టు ఎదుట హాజరు పరుస్తున్నట్లు వివరించారు. పట్టణ ప్రజలు ఇంటికి తాళాలు వేసి వెళ్లే సమయంలో సంబంధిత పోలీసు స్టేషన్‌లో ముందస్తు సమాచారం ఇస్తే నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు.

ప్రీ రిపబ్లిక్ డే పరేడ్‌కు ఏఎన్‌యూ విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న విసి ఆచార్య కే గంగాధర్ రావు

పెదకాకాని, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): వర్సిటీ ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ కు ఎంపికయ్యారని ఎన్ ఎస్ ఎస్ ఇన్చార్జి ప్రోగ్రామ్ ఆఫీ సర్ డాక్టర్ వి. దివ్య తేజోమూర్తి తెలిపారు. జలగాన్ లోని కె.బి సి నార్త్ మహారాష్ట్ర యునివర్సిటీ లో ఈనెల 12 నుంచి 24 వరకు ఈ పీరియడ్ జరుగుతుందని దివ్య తేజ మూర్తి తెలిపారు .ఈ వేడుకలకు ఆంధ్రప్రదేశ్ నుంచి 44 మంది విద్యార్థులు పాల్గొంటుండగా నాగార్జున విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలలో నుంచి విద్యార్థులు ఎంపిక చేయాలని పేర్కొన్నారు ఆర్ విక్టర్ కళాశాల నుంచి ఎం శిరీష జయం జె మహిళా కళాశాల నుంచి జి చంద్రిక గుంటూరు హిందూ కళాశాల నుంచి సిహెచ్ రుత్విక్ బాబు, బిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రి కళాశాల నుంచి ఏ గణేష్ లు ఎంపికైనట్లు పేర్కొన్నారు ఈ సందర్భంగా విద్యార్థులను విశ్వవిద్యాలయ తాత్కాలిక ఉప కులపతి ఆచార్య కే. గంగాధరరావు అభినందించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మానసిక పరివర్తనతో పాటు క్రమశిక్షణ, మానవత్వం పెంపొందించడంలో జాతీయ సమగ్రతను కాపాడటంలో ముందుంటున్నారన్నారు. దేశం గర్వించే పౌరులుగా వాలంటీర్లు సామాజిక అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములై ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, యూనివర్సిటీ గర్వించేలా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాత్కాలిక రెక్టర్ ఆచార్య కే . రత్న షీలా మణి, తాత్కాలిక రిజిస్ట్రార్ జి. సింహాచలం, తాత్కాలిక ఓఎస్డి ఆచార్య ఆర్ వి ఎస్ ఎస్ ఎన్ రవికుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి. శ్రీనివాసరావు, ఆచార్య కె.వి నిరూపమ, సిహెచ్. ఉమాశంకర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ కావూరి శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

మంగళగిరి క్రికెట్ స్టేడియం రూపురేఖలు మారుస్తాం

● ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్



మాట్లాడుతున్న ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్

మంగళగిరి సిటీ, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ వైఖరి కారణంగా తీవ్ర నిర్లక్ష్యానికి గురైన మంగళగిరి క్రికెట్ స్టేడియం రూపురేఖలు మారుస్తామని ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) స్పష్టం చేశారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అపెక్స్ కౌన్సిల్ సమావేశం మంగళగిరిలోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం కార్యాలయంలో గురువారం జరిగింది. అనంతరం సమావేశ వివరాలను ఎంపీ మీడియాకు వెల్లడించారు. మంగళగిరి క్రికెట్ స్టేడియం అభివృద్ధితోపాటు రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధికి సంబంధించి 16 అంశాలపై సమావేశంలో చర్చించినట్లు చెప్పారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి కోసం మూడుచోట్ల క్రికెట్ అకాడమీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, విజయవాడ, అనంతపురం, విశాఖపట్నంలో క్రికెట్ అకాడమీలు ఏర్పాటు కానున్నాయన్నారు. ఈ అకాడమీల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులకు తగిన శిక్షణ ఇప్పిస్తామన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా ఈ స్టేడియం నిర్మాణాలు దెబ్బతిన్నాయని, పన్నెండేళ్ల క్రితం నాటి డిజైన్‌తో ఈ నిర్మాణాన్ని ప్రారం భించడంతో ప్రస్తుత అవసరాలకు తగ్గట్టుగా సదు పాయాలు లేవన్నారు. సరైన పార్కింగ్ సదుపాయం ఇప్ప టికీ లేదన్నారు. పార్కింగ్, స్పోర్ట్స్ సెంటరు ఏర్పాటు కోసం 35 ఎకరాల స్థలం అవసరమని, దీనికోసం ఇప్పటికే ప్రభుత్వం, సీఆర్డీయేని కోరిందని తెలిపారు. త్వరలో పశ్చిమ బైపాస్ నిర్మాణం పూర్తికానుందని, పశ్చిమ బైపాస్‌తోపాటు సీడ్ యాక్సెస్ రోడ్డు నుంచి మంగళగిరి స్టేడియానికి దారితీసే రహదార్లను అభివృద్ధి చేస్తామని చెప్పారు. మంగళగిరి నుంచి స్టేడియానికి వచ్చే మార్గంలోని రైల్వే గేటు వద్ద నాలుగు వరుసల ఆర్వోబీ నిర్మాణానికి సన్నాహాలు జరుగుతున్నాయని, అన్ని అనుమతులు వచ్చిన వెంటనే ఇప్పటి వరకు వున్న ఇబ్బందులను అధిగమించి మంగళగిరి క్రికెట్ స్టేడియాన్ని అత్యాధునికంగా తీర్చిదిద్దుతామని ఎంపీ శివనాథ్ స్పష్టం చేశారు. సమావేశంలో ఏసీఏ ఉపాధ్యక్షుడు పీ.వెంకట రామ ప్రశాంత్, కార్యదర్శి సానా సతీశ్, కోశాధికారి దండమూడి శ్రీనివాస్, కౌన్సిలర్ దంతుగొరు విష్ణుతేజ్ పాల్గొన్నారు.

జీజీహెచ్‌ని ప్రైవేట్ సూపర్ స్పెషాలిటీలా తీర్చిదిద్దుతాం

● కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్



సమీక్షలో మంత్రి చంద్రశేఖర్, ఎమ్మెల్యే నసీర్, కలెక్టర్ నాగలక్ష్మి

గుంటూరు సిటీ,నవంబరు 7 (ఆంధ్రజ్యోతి):గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిని మరో ఏడాది లోపు ప్రైవేట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లాగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర గ్రామీణాభి వృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మ సాని చంద్రశేఖర్ తెలిపారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో శనివారం జరి గిన గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ (హెచ్.డీ.ఎస్) సమావేశంలో పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, గుంటూరు తూర్పు నియో జకవర్గ శాసనసభ్యులు మహమ్మద్ నసీర్ అహ్మద్, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులులతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత సమావేశంలో జరిగిన అం శాలపై తీసు కున్న చర్యలపై చర్చిం చారు. జీజీహెచ్‌లో మెరుగైన మౌలిక సౌకర్యాల కల్పన , జీజీహెచ్ కు వస్తున్న అవుట్ పేషెంట్ల సంఖ్యను క్రమబద్ధీకరించడం, ప్రైమరీ హెల్త్ సెంటర్లు , అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను మరింత బలోపేతం చేయడంపై తీసుకోవాల్సిన చర్యలపై, గుంటూరు జీజీహెచ్ , తెనాలి ప్రభుత్వ ఆసుపత్రిలో జన ఔషధి కేంద్రాలను ఏర్పాటు చేయడం , సర్వీస్ బ్లాక్ పనులు పూర్తి చేయడం , బొంగరలాబీడులోని ఆరు ఎకరాల భూమి ఆక్రమణలకు గురికాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు వంటి అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు.అనంతరం కేంద్ర సహాయ మంత్రి మాట్లాడుతూ చాలా సమస్యలను పరిష్కారమయ్యాయని, 'సాహో' పేరుతో ప్రత్యేక ప్రణాళిక ద్వారా గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి ముందుకు వెళ్తున్నామన్నారు. జీజీహెచ్‌కు రోజుకు వెయ్యి మంది రోగులు అవుట్ పేషెంట్లుగా వస్తున్నా రని, ఈ సమస్యను పరిష్కరించేందుకు గ్రామీణ ప్రాంతం లోని ప్రైమరీ హెల్త్ సెంటర్లు, జిల్లాలోని 27 అర్బన్ హెల్త్ సెంటర్లను క్రియాశీలకంగా చేయడం వల్ల జీజీహెచ్ కు ఒత్తిడి తగ్గుతుందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలు ఆరోగ్యాన్ని చూపించుకునేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలని చర్చించినట్లు చెప్పారు. జీజీహెచ్‌లో, తెనాలి ప్రభుత్వ ఆసుపత్రికి జన ఔషధి అదనపు షాపుల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి చర్యలు తీసుకో నున్నట్లు తెలిపారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సీఎస్ఆర్ కింద రూ. 65 లక్షల విలువ గల ఆప్తాల్మజి ఎక్విప్మెంట్ ను అందిస్తున్నట్లు తెలిపారు. జీజీహెచ్‌కు సంబంధించిన సమస్యలపై సిస్టమేటిక్‌గా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మరో ఏడాది లోపు ప్రైవేట్ ఆసుపత్రి లాగా జీజీహెచ్‌ను మారుస్తామని చెప్పారు. స్థానిక బొంగరలా బీడులోని ఆసుపత్రికి సంబంధించి ఆరు ఎకరాల భూమి ఆక్రమణకు గురి కాకుండా ఫెన్సింగ్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అలాగే ఎంసీహెచ్‌కు సంబంధించి అవసరమైన ఎక్విప్మెంట్‌కు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, సర్వీస్ బ్లాక్ నిర్మాణానికి గతంలో రూ. 5 కోట్లను తులసి రామచంద్ర ప్రభు అందజేస్తామని చెప్పారని అన్నారు. అయితే, ప్రస్తుత అంచనాల ప్రకారం అంతకు మించి ఖర్చు అయ్యే అవకాశం ఉంది కనుక తన స్నేహి తుని ద్వారా మరో రూ.కోటి రూపాయలు విరాళంగా తీసుకు రాబోతున్నట్లు చెప్పారు. నర్సింగ్ విద్యార్థులకు ఉపయోగ పడేలా కాలేజీకి బస్సు ఏర్పాటు చేయడం కోసం ప్రయత్ని స్తున్నామని, రూ. 50 లక్షలు పెట్టి నర్సింగ్ విద్యార్థులకు తులసీ రామచంద్రప్రభు బస్సు ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారని అన్నారు.

చెక్కు అందజేత

కాలేయ సమస్యతో బాధపడుతున్న గుంటూరుకు చెందిన కటాలి లక్ష్మణ ఆదిత్య (12) కు ఇటీవలే కాలేయ మార్పిడి జరిగింది. ఆదిత్య కుటుంబ ఆర్థిక సమస్యల కారణంగా మంత్రి చంద్రశేఖర్‌ని సంప్రదించగా ఆయన తక్షణమే స్పందించారు. సమస్యను వివరిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి రాసిన లేఖ మేరకు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ నుంచి తక్షణ సాయం అందింది. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబానికి రూ. 7 లక్షల చెక్కును పెమ్మసాని చంద్రశేఖర్, కలెక్టర్, ఎమ్మెల్యే, జీఎంసీ కమిషనర్ కలిసి అందజేశారు.

కార్యక్రమంలో కమిటీ సభ్యులు రామచంద్ర ప్రభు, జీ జీ హెచ్ పర్యవేక్షకులు డాక్టర్ హరిత, జీయంసీ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.ఎస్.వి.రమణ, డాక్టర్ ఎన్. సుందరా చారి, సీవీ రమణ, డీఎం అండ్‌హెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మి, ఆర్ ఎం ఓ సతీష్‌కుమార్, అడ్మినిస్ట్రేటర్లు ప్రవీణ్ కుమార్, సీహెచ్. సుధారాణి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జేడీ కేశవరెడ్డి

గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ తరగతులు

గుంటూరు సిటీ, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): గుంటూరు, బాపట్ల జిల్లాల అధికారులకు గ్రామ పం చాయతీ అభి వృద్ధి ప్రణాళికలపై శిక్షణా తరగతులు గురువారం నిర్వహించారు. గుంటూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఐఆర్ డీపీఆర్ జేడీ ఆర్. కేశవరెడ్డి పాల్గొని మండల పరిషత్ అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. 2025-2026 సంవత్సర ప్రణాళికలు రూపకల్పన స్థానిక అవ సరాలను సామాజిక న్యాయం, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని వర్గాలను అభివృద్ధి చేసే విధంగా ఉండేలా చూడాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా నీటివనరుల సంరక్షణ అధి కారి వీ శంకర్,రిసోర్స్ పర్సన్ లలిత, డీ పీ ఎం రవీంద్ర బాబు,ఈ ఓ పీ ఆర్ డీ కె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.65 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	133, 142,153
చికెన్ విత్ స్కిన్	254.00
చికెన్ స్కిన్ లెస్	264.00

49,882 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు గురువారం 48,327 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 49,882 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి వినుకొండ ఆంజనేయులు తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 27,397 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరప కాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఏసీ కామన్ వెరైటీ		
334	8000	16000	334	8000	15500
నెంబరు. 5	8500	12500	నెంబరు. 5	9500	15000
273	10000	12200	273	9500	15000
341	8000	15500	341	9500	16000
4884	10000	15000	4884	14000	16000
సూపర్ 10	--	--	సూపర్ 10	–	–
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	7500	17500	తేజ	8500	17500
బ్యాడిగి	8000	14200	బ్యాడిగి	8500	14800
దేవనూరు డీలక్స్	9000	14000	దేవనూరు డీలక్స్	9000	14000
తెల్లకాయలు	4500	10500	తెల్లకాయలు	5000	10000

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ

'రైతు జన బాంధవుడు' ఆచార్య ఎన్జీ రంగా

గుంటూరు(తూర్పు), నవంబరు 7(ఆంధ్రజ్యోతి): రైతు సమస్యలపై జీవితకాలం పోరా టం చేసి 'నాయకుడు' అనే పేరును సార్థకం చేసుకున్న ఆచార్య ఎన్జీ రంగా జీవితం వర్తమాన, భావితరాలకు స్ఫూర్తిదాయకమని ప్రముఖ సాహితీవేత్త ముత్తేవి రవీంద్రనాథ్ అన్నారు. ఆచార్య ఎన్జీ రంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్జీ రంగా 124వ జయంతి వేడు కలు, సాహిత్య పురస్కార ప్రదానోత్సవ సభ కార్యక్రమాన్ని స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం పద్మావతి కళ్యాణ వేదికపై గురువారం ఘనంగా నిర్వహించారు. సభకు ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ జక్కంపూడి సీతారామారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని దేవస్థానం పాలకమండలి అధ్యక్షుడు సీహెచ్ మస్తానయ్య ప్రారంభించారు. ముఖ్యఅతిథి సాహితీవేత్త రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఎన్జీరంగా విదేశీ విశ్వవిద్యాలయాలలో చదివినప్పటికీ, మహాత్మాగాంధీ సిద్ధాంతాలను పుణికి పుచ్చుకొని గొప్ప దేశభక్తుడిగా, చివరి వరకు స్వాభిమానంతోనే ప్రజల మనిషిగా నిరాడంబర జీవి తాన్ని గడిపారని కొనియాడారు. అనంతరం పురస్కార గ్రంథ సమీక్ష డాక్టర్ వీ నాగ రాజ్యలక్ష్మి చేశారు. ఈ సందర్భంగా 'బతుకు సేద్యం', 'పచ్చబొట్టు', 'నీలంపు రాసి' కథల రచయితలు శాంతి ప్రభోత, పీ సుజాత, చంద్రప్రభలను నిర్వాహకులు ఘనంగా సత్క రించారు. సభను డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు, డాక్టర్ డాక్టర్ నాగ భైరవ ఆది నారాయణ, డాక్టర్ వెన్నిశెట్టి సింగారావు నిర్వహించారు.

రంగాకు నివాళి

గుంటూరు కార్పొరేషన్, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): ఎన్ జి రంగా 125వ జయంతి వేడుకలను బృందావన్ గార్డెన్స్‌లో ఘనంగా గురువారం నిర్వహించారు. మాజీ ఎంపీ డాక్టర్ యలమంచిలి శివాజీ పాటు పలువురు ఎన్జీ రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ రాజ్యాంగంలోని 17వ సవరణను లోక్‌సభలో అడ్డుకోలేరని అన్నారు. లేకుంటే రైతులు ఆస్తులు, భూములపై హక్కులు కోల్పోతారని అన్నారు.

అవగాహన ఆధ్వర్యంలో..

గుంటూరు, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): రైతుల కోసం నిరంతరం పోరాడిన రంగా జీవితం స్ఫూర్తిదాయకమని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ప్రశంసించారు. అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో గురువారం రైతునేత ఎన్జీ రంగా 124వ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ పిలుపు మేరకు స్వాతంత్ర్య ఉద్యమంలో అడుగుపెట్టిన రంగా అనంతర కాలంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి రైతు ఉద్యమాన్ని ప్రారంభిం చారన్నారు. రైతు ఉద్యమ నేతగా రైతు సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కీర్తించారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా అవార్డు అందుకున్న ఆయన ఎంతో మంది రైతులను, సామా న్యులను రాజకీయ నాయకులుగా తీర్చి దిద్దేందుకు రాజకీయ పాఠశాలను ఏర్పాటు చేసి ధన్యజీవి అని కొనియాడారు. కార్య క్రమంలో ఘనశ్యామాచర్యులు, విద్యావేత్త ఆర్వి సింగరయ్య, అధ్యాపకులు సుబ్బారెడ్డి తదితరులున్నారు.

11న ధర్నాను జయప్రదం చేయాలి

గుంటూరు(తూర్పు), నవంబరు 7(ఆంధ్రజ్యోతి): ప్రజా పోరు ప్రచార కార్యక్రమంలో భాగంగా సీ పీ ఎం ఆధ్వర్యంలో ఈనెల 11న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆ పార్టీ నగర కార్యదర్శి కె నళినీకాంత్ పిలుపు నిచ్చారు. గురువారం బ్రాడీపేటలోని సీ పీ ఎం కార్యాలయంలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రూఅప్ చార్జీలు పెంచబోమని హామీ ఇచ్చి రూ 6,072 కోట్లు విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపటం దారుణమని అన్నారు. ఇసుక లేకపోవడంతో లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులకు చేతినిండా పని లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో చేపట్టిన ధర్నాలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో బి సత్య నారాయణ, షేక్ ఖాశిం షహీద్ పాల్గొన్నారు.

నిర్దేశించిన తేదీల్లో పది పరీక్ష ఫీజు చెల్లించాలి

గుంటూరు(విద్య),నవంబరు 7(ఆంధ్రజ్యోతి): విద్యార్థిని విద్యార్థులు నిర్దేశించిన తేదీలోగా పది పరీక్ష ఫీజు చెల్లించాలని డిఇఓ సివి రేణుక గురువారం ఒక ప్రకటనలో తెలిపారు ఈనెల 18 వరకు ఎటువంటి అపరాధ రసుములేదని తెలిపారు. అన్ని సబ్జెక్టులకు రూ. 125 చెల్లించాలని, మూడు అంతకంటే తక్కువ సబ్జెక్టులు ఉంటే రూ. 110 హెచ్ఎంలకు చెల్లించాలని తెలిపారు. ఇతర వివరాల కోసం పాఠశాలలోహెచ్ఎంలను సంప్రదించాలనిసూచించారు.

నగరపాలక సంస్థ ఉపాధ్యాయులకు పీఎఫ్ లోన్లు మంజూరు చేయాలి

గుంటూరు(విద్య),నవంబరు 7(ఆంధ్రజ్యోతి): నగరపాలక సంస్థ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పిఎఫ్ లోన్లు మంజూరు చేయాలని అదనపు కమిషనర్ ఓబులేసుకు ఎన్‌టిఎ రాష్ట్ర కార్యదర్శి బి హైమ రావుకు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు గురువారం సంఘం నాయకులు ఆయనకు వినతి పత్రం అందజేశారు. గృహ నిర్మాణం, పిఎఫ్‌లోన్లు, వైద్యఖర్చులు,చదువుల కోసం ఉపయోగపడాల్సిన పిఎఫ్ లోన్లు మంజూరులో తీవ్ర జాప్యం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఖలీల్, సాయి విశ్వనాథ్, పి లలితబాబు పాల్గొన్నారు.

నేడు ప్రధానోపాధ్యాయులతో సమీక్ష

గుంటూరు(విద్య),నవంబరు 7(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వ,జడ్పీ, ఎపిఆర్ఎస్,ఎపిఎస్‌డబ్ల్యుఆర్ఎస్, ట్రైబల్, మున్సిపల్, ఎయిడెడ్ స్కూల్స్ ప్రధానోపాధ్యాయులతో నేడు సమీక్ష నిర్వహిస్తున్నట్లు డిఇవో సివి రేణుక గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లోని శంకరన్ సమావేశ మందిరంలో జరిగే సమీక్షకు కేంద్ర మంత్రి చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. సాయంత్రం 4.30 గంటలకు జరిగే సమావేశానికి హెచ్ఎంలు పది పరీక్షల ప్రణాళికతో రావాలని సూచించారు.

మద్యం దుకాణం వద్దంటూ మహిళల ఆందోళన

- మణి హోటల్ సెంటర్‌లో నిరసన
- ఎండకు సొమ్మసిల్లి పడిపోయిన మహిళ
- మహిళలను భయభ్రాంతులకు గురి చేసిన ఎస్సై ప్రసాద్



పాత గుంటూరులోని మణి హోటల్ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు (ఇన్ సెట్‌లో సొమ్మసిల్లి పడిపోయిన మహిళ)

గుంటూరు కార్పొరేషన్, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): తమ ఇళ్ల మధ్య బ్రాందీ షాపు పెట్టవద్దని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. స్థానిక పాతగుంటూరులోని మణిహోటల్ సెంటరులో గురువారం మహిళలు నిరసన చేపట్టారు. ఆందోళనలో పాల్గొన్న శిరీష అనే మహిళ సొమ్మసిల్లి పడిపోయింది. దీంతో, స్థానికులు మరింత మంది ముందుకు వచ్చి ఆందోళనలో పాల్గొన్నారు. నందివెలుగు రోడ్డుపై బైఠాయించి ఆందోళనను మరింత ఉధృతం చేశారు. దీంతో సమాచారం అందుకున్న పాత గుంటూరు ఎస్సై ప్రసాద్ అక్కడ చేరుకున్నారు. ఆందోళనకారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారిని అక్కడ నుంచి నెట్టేశారు. మహిళలను భయభ్రాంతుల గురిచేసి బెదిరింపు ధోరణిగా ఎస్సై ప్రసాదు వ్యవహరించారు. దీనిపై మహిళలు మరింత ఆగ్రహం చేశారు. ఆందోళనకారులు మాట్లాడుతూ జనావాసాల మధ్య మద్యం దుకాణాలకు ఏవిధంగా అనుమతులు ఇస్తారని ప్రశ్నించారు.

విద్యుత్ చార్జీలపై వైసీపీ విషప్రచారం: ఎమ్మెల్యే మాధవి


తాళ్లాయపాలెంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభోత్స వంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవి

గుంటూరు, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): విద్యుత్ చార్జీల విషయంలో వైసీపీ విషప్రచారం చేస్తోందని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి ఆగ్రహం వ్యక్తంచేశారు. తాళ్లాయపాలెంలో గురువారం ముఖ్యమంత్రి చేతుల మీదుగా జరిగిన సబ్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం గుంటూరు లోని తన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ అధికారంలో ఉన్న 2019- 2024 మధ్య విద్యుత్ రంగం 1 లక్షా 29 వేల 5 వందల కోట్లు జగన్ రెడ్డి అప్పు చేశారని, ఆ పాపమే ఇప్పుడు ప్రజలపై గుదిబండగా మారిందని అన్నారు. జగన్ పాలనలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన విషయం మరిచిపోయి వైసీపీ నేతలు మాట్లాడడం సిగ్గుచేటని విమర్శించారు. విద్యుత్ చార్జీలు చంద్రబాబు నాయుడు పెంచారని విషప్రచారం చేయడం వైసీపీ నేతలకు తగదని హెచ్చరించారు. సబ్ స్టేషన్ల ప్రారంభోత్సవంతో రాష్ట్ర ప్రజల విద్యుత్ అవసరాలు అన్నీ తీరబోతున్నాయని తెలిపారు. .

డ్రైనేజ్ సమస్యలను పూర్తిగా నియంత్రిస్తాం: ఎమ్మెల్యే నసీర్


డ్రెయిన్ల సమస్యలపై అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

గుంటూరు, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): గుంటూరు తూర్పు నియోజకవర్గంలో డ్రైనేజీ సమస్యలు పూర్తిగా నియంత్రిస్తామని ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 1, 54, 56 డివిజన్లలో గురువారం ఆయన అధికారులతో కలిసి పర్యటించారు. డ్రైనేజ్ సమస్యలను గుర్తించి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రతిపాద నలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో డ్రైనేజ్ సమస్యలు పేరుకుపోయాయని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల్లోనే ప్రజా సమస్యలపై దృష్టి పెట్టామని అన్నారు. వర్షాకాలంలో నీరు ఓవర్ ఫ్లో అయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటికి స్వస్తి పలికేందుకు 15వ ఆర్థిక సంఘం ద్వారా 32 కోట్ల 2 లక్షల నిధులు కేటాయించి సీసీ రోడ్లు, డ్రెయిన్లకు సంబంధించి 20 రోజుల్లో నిర్మాణ పనులు ప్రారంభించబోతున్నామని చెప్పారు. కార్యక్రమంలో వేల్పూరి కిరణ్ అన్వర్, జబి, శైలజ, దిలీప్, శంకర్, వాణి, తదితర అధికారులు పాల్గొన్నారు.


డాక్టర్ రమణ యశస్వికి చెక్కును అందజేస్తున్న మహిళ

సైకోమెట్రి పరికరం కొనుగోలుకు రూ.1.20 లక్షల విరాళం

గుంటూరు మెడికల్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): గుంటూరు ప్రభుత్వ వైద్య బోధన ఆసుపత్రిలో అందుతున్న వైద్యసేవల పట్ల సంతృప్తి చెందిన రోగి కుటుంబ సభ్యులు మానసిక వ్యాధుల విభాగంలో సైకోమెట్రి పరికరం కొనుగోలుకు రూ.1.20 లక్షల విరాళాన్ని గురువారం సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి ద్వారా సైకియాట్రి విభాగాధిపతి డాక్టర్ ఎన్ .ఉమాజ్యోతికి అందజేశారు. గుంటూరు నగరానికి చెందిన ఒక మహిళ మానసిక వ్యాధితో బాధ పడుతున్న తన కుమార్తెకు గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రి సైకియాట్రి విభాగంలో చికిత్స చేయించారు. జన్యువ్యాధితో కూడా బాధ పడుతున్న ఈ యువతికి తగిన చికిత్సలు అందించడంతో పాటు ప్రభుత్వపరమైన సాయానికి మెడికల్ బోర్డు ద్వారా డాక్టర్లు సర్టిఫికెట్ అందజేశారు. దీని పట్ల సంతృప్తి చెందిన రోగి తల్లి, వైద్యులకు తన కృతజ్ఞతలు తెలిపారు. మానసిక రోగుల చికిత్సల్లో వినియోగించే సైకోమెట్రి పరికరం కొనుగోలుకు తన వంతుగా రూ.1.20 లక్షల చెక్కును విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో సైకియాట్రి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకట కిరణ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన పవన్ కల్యాణ్ చిత్ర పటం తిరిగొచ్చింది!

గుంటూరు మెడికల్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రి ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసినందుకు సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్విని జనసేన నాయకులు అభినందించారు. రాష్ట్రంలో ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్రపటాలను పెట్టాలంటూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయితే ఏవో కారణాలతో పవన్ కల్యాణ్ చిత్రపటాన్ని సూపరింటెండెంట్ చాంబర్‌లో తొలగించినట్లు తెలిసిన జనసైనికులు ఆసుపత్రిని సందర్శించి పరిశీలించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్రపటం లేని విషయాన్ని సూపరింటెండెంట్ దృష్టికి తెచ్చారు. దీంతో ఎక్కడో ఏదో పొరబాటు జరిగిందని చెప్పిన డాక్టర్ రమణ యశస్వి, వెంటనే డిప్యూటీ సీఎం ఫొటోను తన ఛాంబర్‌లో ఏర్పాటు చేయించారు. దీంతో జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ల హరి, నాయకులు బందెల నవీన్, మెహబూబ్ బాషా, సోమి ఉదయ్‌కుమార్, నాజర్‌వలి, సాయి, లోకేష్ తదితరులు సూపరింటెండెంట్‌కు ధన్యవాదాలు తెలిపారు.

వ్యవసాయ సేవలు అందుబాటులో ఉండేలా చూడాలి

గుంటూరు సిటీ, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): గ్రామాలలో రైతులకు వ్యవసాయ సంబంధిత అన్నిరకాల సేవలు అందుబాటులో వుండేలా చూడాలని జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు అన్నారు.గుంటూరు కృషి భవన్‌లో గురువారం జరిగిన ఆర్ ఎస్ కె సిబ్బంది శిక్షణా కార్యక్రమములో ఆయన ముఖ్య అతిథి గా పాల్గొని ప్రసంగించారు.గుంటూరు సబ్ డివిజను పరిధిలోని మండల వ్యవసాయ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రబీ పంటలకు రైతులకు కావలసిన సబ్సిడీ విత్తనాలు అందుబాటులో వుండేలా చూడాలని అన్నారు.పంటల భీమా పథకం గురించి రైతులకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులకు వివిధ పంటలపై శాస్త్రవేత్తలు శిక్షణ అందించారు. మిరప సమగ్ర యాజమాన్యం పై సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఏ రజని, అపరాల పంటల సమగ్ర యాజమాన్యం పై డాక్టర్ గంగాదేవి సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ జిల్లా అధికారి రవీంద్రబాబు,ప్రకృతి వ్యవసాయం మేనేజర్ కె రాజ కుమారి, జిల్లా వనరుల కేంద్రం ఇంచార్జ్ ఐ సునీత, ఏడీఏ బీ వీశివ కుమారి, గుంటూరు సహాయ వ్యవసాయ సంచాకులు టి శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సెక్రెటరీ సూర్యకుమారి, పక్కన డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

బాల్య వివాహాలను నిరోధించడమే లక్ష్యం

గుంటూరు, నవంబరు 7 (ఆంధ్ర జ్యోతి): బాల్య వివా హాలను నిరోధించడమే లక్ష్యంగా రాష్ట్రంలో కిశోరి వికాసం కార్య క్రమాన్ని అమల్లోకి తీసుకొస్తున్నా మని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సూర్య కుమారి అన్నారు. కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ కాన్ఫరెన్స్ హాల్‌లో కిశోరి వికాసంపై ఒక్క రోజు రాష్ట్ర స్థాయి శిక్షణ కార్యక్రమం గురువారం జరిగింది. కార్యక్రమానికి మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎం.వేణు గోపాల్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ కిశోరి వికాసం కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో ఉన్న కిశోర బాలలందరికీ పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, బాలల హక్కులు, బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలు, బాలల అక్రమ రవాణ, లైంగిక వేధింపులు మొదలగు అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ కిశోరి వికాసం కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో యూనిసెఫ్ సహకారంతో అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల కాలంలో మహిళల అక్రమ రవాణ పెరిగిందని, ఇందుకోసం టెక్నాలజీని కూడా వినియోగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. దానిని ఏ విధంగా అరికట్టాలనే దానిపై శిక్షణ ఇస్తామని చెప్పారు. యూనిసెఫ్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో బాల్య వివాహాల శాతం భారతదేశ సగటు కన్నా ఎక్కువగా ఉందని, దక్షిణ భారతదేశంలో మొదటి స్థానంలో ఉందని తెలియజేశారు. సైకాలజిస్ట్, కెరియర్ కౌన్సిలర్ సుధీర్ చంద్ర ప్రస్తుత సమాజంలో కిశోరి బాలలతో ఎలా మాట్లాడడం ద్వారా వారి ప్రవర్తనలో మార్పు తీసుకురావొచ్చో ఉదాహరణలతో తెలియజేశారు. ఎయిమ్స్ మంగళగిరి నుంచి సైకియాట్రి విభాగం హెచ్ఓడి డాక్టర్ విజయ చంద్రారెడ్డి; కమ్యూనిటీ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్తి గుప్తా, అడాలసెంట్ హెల్త్ రాష్ట్ర ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నిర్మల గ్లోరీ, ఏపీఎస్ఎసీడీసీ హెచ్ సెక్షన్ మేనేజర్ అరుణ కుమారి, చిత్తూరు నుంచి డీసీపీవో సుబ్రహ్మణ్యం, రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఫౌండర్ లక్ష్మీ సామ్రాజ్యం తదితరులు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి వివిధ ప్రభుత్వ శాఖల, జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్స్ సుమారు 300 మంది వివిధ అంశాలపై శిక్షణ పొందారు.

ఆక్రమణలు స్వచ్ఛందంగా తొలగించుకోవాలి


రోడ్లపై ఆక్రమణలను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

గుంటూరు కార్పొరేషన్, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో రోడ్లు, డ్రెయిన్లపై ఆక్రమణల తొలగింపు ముమ్మరంగా జరుగుతుందని, ఆక్రమణదారులు స్వచ్ఛందంగా తొలగించుకోవాలనిలేకుంటే జీఎంసీ సిబ్బందే పూర్తి స్థాయిలో తొలగిస్తారని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. పట్టణ ప్రణాళిక అధికారులతో గురువారం ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆక్రమణల తొలగింపుపై పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అమరావతి రోడ్డులో, గోరంట్ల మెయిన్ రోడ్, జీటీ రోడ్డు, నల్లపాడు రోడ్లలో ఆక్రమణలు తొల గిస్తున్నామన్నారు. నగరంలో ఒకసారి ఆక్రమణలు తొలగించిన ప్రాంతాల్లో తిరిగీ ఆక్రమణలు జరగకుండా ప్లానింగ్ కార్యదర్శులు పర్యవేక్షణ చేయాలన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్

గుంటూరు కార్పొరేషన్, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): జీఎంసీ కార్మికులు సమస్యల పరిష్కారానికి ప్రతి నెల రెండో గురువారం ప్రత్యేక గ్రీవెన్స్ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో పని చేసే ప్రజారోగ్య, ఇంజినీరింగ్ కార్మికులు తమ సమస్యలపై ఫిర్యాదులు, అర్జీలు అందిం చేందుకు ప్రతి నెలా రెండో గురువారం మధ్యాహ్నం 3 నుండి 4 గంటల వరకు ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తామని జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. గురువారం కమిషనర్ చాంబర్ లో కార్మికుల సమస్యల పరిష్కారం పై లీడ్ బ్యాంక్ మేనేజర్, విఎస్పిఎన్ ఏజన్సీ, వివిధ కార్మిక సంఘాల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థకు చెందిన వివిధ విభాగాల వారీగా కార్మికుల సమస్యల పరిష్కారంకు ప్రతి నెల రెండో గురువారం వర్కర్స్ గ్రివెన్స్ నిర్వహించనున్నామని తెలిపారు. క్షేత్ర స్థాయిలో కార్మికులు ప్రధానంగా పిఎఫ్, ఈఎస్ఐ, రుణాలు, ఆప్కాస్ తదితర అంశాలపై ఎదురవుతున్న సమస్యలను తమ దృష్టికి తెస్తున్నారన్నారు. సదరు సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం కార్మిక సంఘాల నాయకులు వివిధ సమస్యలపై అందించిన అర్జీలను తీసుకున్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ సిహెచ్.ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, లీడ్ బ్యాంక్ మేనేజర్ మణిపాల్ రెడ్డి, విఎస్పిఎన్ ఏజన్సీ నుండి నాగేశ్వరరావు, వివిధ కార్మిక సంఘాల నుండి మాల్యాద్రి, మధుబాబు, శంకర్రావు, రవి కుమార్, ముత్యాలరావు, కమల్ పాల్గొన్నారు.

మరో వైసీపీ సైకో అరెస్ట్

- సోషల్ మీడియా కేసులో రౌడీషీటర్ కల్లం హరికృష్ణారెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- నిందితుడిపై హత్యాయత్నం సహా ఆరు కేసులు

గుంటూరు, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి) : సోషల్ మీడియాలో కూటమి నేతల పట్ల అనుచిత పోస్టింగ్స్ పెట్టి వికృతానందం పొందుతున్న మరో వైసీపీ సైకో కళ్ళం హరికృష్ణారెడ్డిని గుంటూరు లాలాపేట పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు గురువారం హరికృష్ణారెడ్డిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, టీవీ5 ఎండీ బీఆర్ నాయుడు తదితరుల గౌరవ మర్యాదలు దెబ్బతీసేలా సోషల్ మీడియాలో అనుచిత పోస్టింగ్స్ పెడుతూ సమాజంలోనూ వివిధ వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా హరికృష్ణారెడ్డి వ్యవహరిస్తున్నారు. ఆయా నాయకుల ఫోటోలను మార్ఫింగ్ చేసి తప్పుడు సమాచారంతో పోస్టింగ్స్ పెడుతూ వాటిని వైరల్ చేస్తున్నారు. తద్వారా ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొట్టి శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలని కుట్ర పన్నినట్లు ఆయనపై ఈ నెల 5న లాలాపేట పోలీసులు కేసు నమోదు చేశారు. నల్లచెరువు పరిధిలోని వర్కర్స్ కాలనీ ఆరోలైన్‌కి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త పునుగుపాటి ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బి.ఎన్.ఎస్ 196, 352, 353, 67 ఐటీ యాక్ట్ తదితర సెక్షన్ల కింద కళ్ళం హరికృష్ణారెడ్డిపై కేసు నమోదు చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల పరువు తీసే విధంగా, వారి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ఆయన సోషల్ మీడియాలో పోస్టింగ్స్ పెడుతున్నట్లు కేసు నమోదు అయింది. అయితే ఇటీవల ఇదే తరహాలో సోషల్ మీడియాలో టీడీపీ, జనసేన నేతలపై అసభ్యకర పోస్టింగ్స్ పెడుతూ వైరల్ చేసిన ఘటనలో తాడికొండ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ కేసులో రెండు రోజుల క్రితం కళ్ళం హరికృష్ణారెడ్డిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి 41ఎ నోటీసు జారీ చేసి పంపారు. కాగా ఆయనపై లాలాపేట పోలీసులకు కూడా ఫిర్యాదు అందడంతో ఈ నెల ఐదున కేసు నమోదు చేశారు. ఆ కేసు విచారణలో భాగంగా గురువారం నిందితుడైన రౌడీషీటర్ కల్లం హరికృష్ణారెడ్డిని లాలాపేట పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. రౌడీ షీటర్ హరికృష్ణారెడ్డిని శుక్రవారం కోర్టులో హాజరు పరచనున్నట్లు సీఐ శివప్రసాద్ తెలిపారు.

క్రీడా అకాడమీలు త్వరలో ఏర్పాటు

- పల్నాడు, గుంటూరు జిల్లాల క్రీడాభివృద్ధి అధికారి పీనరసింహారెడ్డి



గుంటూరు(తూర్పు), నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): శాప్ ఆధ్వర్యంలో త్వరలోనే జిల్లాలో అకాడమీలను ఏర్పాటు చేసి క్రీడాకారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు పల్నాడు, గుంటూరు జిల్లాల క్రీడాభివృద్ధి అధికారి (డీఎస్‌డీవో) పీ నరసింహారెడ్డి అన్నారు. స్పోర్ట్స్ కోటాను 3 శాతం పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో క్రీడాకారులకు మేలు జరుగుతుం దన్నారు. 'ఆంధ్రజ్యోతి'కి ఆయన వెల్లడించిన అంశాలు..

ఫటా ఫట్

అకాడమీలను ఎప్పుడు ప్రారంభిస్తారు ?

డీఎస్‌డీవో: విధివిధానాలు రూపొందించి త్వరలోనే పనులను ప్రారంభిస్తాం. వేసవి నాటికి పూర్తి స్థాయిలోకి అందుబాటులోకి తీసుకువస్తాం. ఈ సారీ గ్రామీణ ప్రాంతాల్లో కూడా అకాడమీలను ఏర్పాటు చేసి, క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీస్తాం. అంతేగాక జిల్లాలో గుర్తింపు పొందిన అకాడమీలకు తగిన ప్రోత్సాహకాలను అందజేస్తాం.

క్రీడాకారుల నైపుణ్యాన్ని ఎలా గుర్తిస్తారు?

డీఎస్‌డీవో: పాఠశాల స్థాయితో పాటు. గ్రామ, మండల, జిల్లా స్థాయి పోటీలను నిర్వహించి ప్రతిభ కల్గిన క్రీడాకారులను వెలికి తీస్తాం. ప్రభుత్వం ఆదేశాల మేరకు అండర్- 10 విభాగం నుంచే పలు క్రీడా పోటీలను నిర్వహిం చేలా ప్రణాళికలు రూపొం దించాం. క్రీడాకారుల ఎత్తు, బరువులను దృష్టిలో పెట్టుకుని దానికి అను గుణంగా ఆసక్తి కల్గిన క్రీడకు శిక్షణ ఇవ్వడానికి కృషి చేస్తున్నాం.

నూతన పాలసీతో క్రీడాకారులకు వచ్చే మేలు ఏంటి ?

డీఎస్‌డీవో: రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన స్పోర్ట్స్ పాలసీతో క్రీడాకారుల భవిత పూర్తిగా మారిపోయింది. మూడు శాతం స్పోర్ట్స్ కోటా పెంపుతో ఉద్యోగాల భర్తీలో క్రీడాకారులకు ప్రాముఖ్యత పెరుగుతుంది. అంతేగాక పతకాలు సాధించిన వారికి రెట్టింపు నజరానా ఇవ్వడంతో వారికి ఆర్థిక భరోసాతో పాటు, అంతర్జాతీయ పోటీలలో పాలోనే అవకాశం ఏర్పడుతుంది. చదువుతో పాటు క్రీడలకు ప్రాముఖ్యత ఇచ్చే తల్లిదండ్రులకు ఈ పాలసీతో ధైర్యం వచ్చింది.

జిల్లాకు నిధులు ఉన్నాయా?

డీఎస్‌డీవో: ప్రస్తుతానికి జిల్లాకు నిధులు లేవు. త్వరలోనే ఖేల్ ఇండియా ద్వారా నిధులను రాబట్టుకునే ప్రయత్నం చేస్తున్నాం. నిధుల కోసం స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు కృషి చేస్తున్నారు. ప్రస్తుతానికి దాతల ద్వారా వచ్చే నిధులతో ఇండోర్ స్టేడి యాలకు మౌలిక సదుపాయాల కల్పనకు, ఇతర క్రీడా శిక్షణ శిబిరాల ఏర్పాటుకు వెచ్చిస్తున్నాం.

శిక్షణ కోసం ఎవరిని సంప్రదించాలి?

డీఎస్‌డీవో: ఆసక్తి కల్గిన క్రీడాకారులు బీఆర్ స్టేడియంలో మా కార్యాలయంలో లేదా నన్ను నేరుగా సంప్రదించవచ్చు. ఏ ఆటకైనా కోచ్‌ను నియమించి, ఇతర సదుపాయాలను కల్పిస్తాం. పూర్తి స్థాయిలో శిక్షణ అందేలా చర్యలు తీసుకుంటాం. అంతేగాక గుంటూరు, పల్నాడు జిల్లాలలో ఎవరైన ప్రతిభ చూపుతున్న క్రీడాకారుల వివరాలు మాకు తెలిపితే వారికి తగిన శిక్షణ ఇప్పిస్తాం. అవసరమైతే కలెక్టర్ల దృష్టికి తీసుకువెళ్లి వారికి తగిన ఆర్థిక తోడ్పాటు ఇతర సహకారాలు అందజేస్తాం.

మంత్రి పెమ్మసాని కృషి అభినందనీయం


పెమ్మసానిని సన్మానిస్తున్న తాళ్ల వెంకటేశ్ యాదవ్

గుంటూరు, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఏనాటి నుంచో గుంటూరు ప్రజలు ఎదురు చూస్తున్న శంకర్ విలాస్ రైల్వే ఓవర్ బ్రిడ్జి విస్తరణ కలను సాకారం చేసిన కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కృషి అభినందనీయమని టీడీపీ నాయకుడు తాళ్ల వెంకటేశ్ యాదవ్ కొనియాడారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను గురువారం గుంటూరులోని ఆయన కార్యాలయంలో కలిసి ఆయన్ను శాలువాతో సన్మానించారు. జన్మభూమి రుణం తీర్చుకోవడానికి కేంద్ర మంత్రి పడుతున్న తపన, చేస్తున్న కృషితో గుంటూరు జిల్లా అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు జింకా నాగరాజు, అత్తలూరి పవన్ కుమార్, మద్దుల వెంకట్, వెంకటేశ్వర్లు తదితర నాయకులు పాల్గొన్నారు.

నూతన భవన సముదాయానికి రూ.6 లక్షల విరాళం


సామినేని, నూతక్కి రామకృష్ణ ప్రసాదుకు చెక్కును అందజేస్తున్న డాక్టర్ యర్రా నాగేశ్వరరావు

గుంటూరు(తూర్పు), నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): స్థానిక జేకేసీ కళాశాల రోడ్డులో కమ్మ జన సేవా సమితి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న వసతి భవన సముదాయంలో ఒక గదికి అయ్యే ఖర్చు రూ. 6 లక్షలను వై.సుబ్బయ్య, ఎస్ న్ రామయ్య చారిటబుల్ ట్రస్ట్ తరుపున కేజీసీసీ అధ్యక్షుడు డాక్టర్ యర్రా నాగేశ్వరరావు విరాళంగా ప్రకటించారు. గురువారం బృందావన్ గార్డెన్స్ కుందులరోడ్డులోని కమ్మ బాలికల వసతి గృహంలో కేజేఎస్ఎస్ అధ్యక్షుడు సామినేని కోటేశ్వరరావు, లైఫ్ టైమ్ చైర్మన్ నూతక్కి రామకృష్ణ ప్రసాదులకు ఆయన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ యర్రా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆడపిల్లల విద్యకు కృషి చేస్తున్న కమ్మ జన సేవా సమితి సేవలు అభినందనీయమని అన్నారు. నూతక్కి రామకృష్ణ ప్రసాదు మాట్లాడుతూ విద్యార్థినుల నుంచి వస్తున్న దరఖాస్తులకు ఇక్కడ వసతి సరిపోనందున నూతన భవనాన్ని నిర్మిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.


వేడుకల్లో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

జేకేసీ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గుంటూరు(విద్య),నవంబరు 7(ఆంధ్రజ్యోతి): నాలుగు దశాబ్దాల తరువాత జేకేసీ కళాశాల పూర్వ విద్యార్థులు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం వేడుకగా సాగింది. గురువారం స్థానిక పలకలూరు రోడ్డులోని గుంటూరు క్లబ్‌లో నిర్వహించిన ఈ సమ్మేళనానికి 1977- 1980 సంవత్సరాల్లో జేకేసీ కళాశాలలో బికాం(బి సెక్షన్) చదివిన పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. 'ఓల్డ్ ఫ్రెండ్స్ న్యూ మెమరీస్' పేరుతో నిర్వహించిన అపూర్వ సమ్మేళానికి రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తమ కళాశాల ముచ్చట్లు చెప్పుకుంటూ ఆత్మీయంగా వేడుకల్లో పాల్గొన్నారు. తమకు పాఠాలు బోధించిన అధ్యాపకులు శర్మ, గోగినేని సాంబశివరావు, కొడాలి సాంబశివరావు, సింహాలచలంను ఘనంగా సత్కరించారు.

పద్దెనిమిదేళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ కేన్సర్ పరీక్షలు

- జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ అధికారిణి విజయలక్ష్మి

గుంటూరు(మెడికల్),నవంబర్ 7 (ఆంధ్రజ్యోతి):గుంటూరు జిల్లాలో 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికీ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ అధికారిణి విజయలక్ష్మి వెల్లడించారు. గురువారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా గుంటూరు లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ఎన్ సీ డీ, సీడీ 3.0 సర్వే ఈ నెల 14 నుంచి ఆరంభం అవుతుందని అన్నారు. ఈ సర్వే లో ఏ.ఎన్.ఎం, ఆశ, సీహెచ్‌ఓ లు కలిసి మంగళ, గురు, శుక్రవారాలలో ప్రతి ఇంటిని సందర్శించి వారానికి 45 ఇండ్ల చొప్పున రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ కోసం స్క్రీనింగ్ చేయటం జరుగుతుందన్నారు.

మిర్చియార్డులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు కృషి

గుంటూరు, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డులో రైతులు, హమాలీలు, గుమాస్తాల శ్రేయస్సు దృష్ట్యా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానని మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి వినుకొండ ఆంజనేయులు తెలిపారు. గురువారం మిర్చియార్డు పరిపాలన భవనంలో రైతులు, హమాలీలకు సుదర్శిని కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు.

కొమెరపూడి ఉపాధ్యాయులకు నిలయం

- గ్రామంలో 90 మంది వరకు ఉపాధ్యాయులు
- యువతకు ఉపాధ్యాయ వృత్తిపై మక్కువతోనే..



కొమెరపూడి గ్రామం



కొమెరపూడి జడ్పీ హైస్కూల్

'మాతృ దేవోభవ, పితృ దేవోభవ, ఆచార్య దేవో భవ' అంటారు. జన్మనిచ్చిన తల్లిదండ్రుల తరువాత స్థానం ఉపాధ్యాయులది. అలాంటి ఉపాధ్యా యులకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది సత్తెనపల్లి మండలంలోని కొమెరపూడి. ఈ గ్రామంలో ఎక్కువ మంది ఉపాధ్యాయులుగా స్థిరపడ్డారు. 90 మంది వరకు ఉంటారు. పేద కుటుంబాల్లోని వ్యక్తులు చదువుల తల్లిని నమ్ముకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగారు. 'ఒక ఇంజనీరు తప్పు చేస్తే తాను నిర్మించిన బ్రిడ్జి మాత్ర మే కూలిపోతుంది. ఉపాధ్యాయుడు తప్పు చేస్తే సమాజమే పెడదారి పడుతుంది' అనేది లోకోక్తి. బాధ్యతాయుతంగా ఉంటున్న ఈ ఉపాధ్యాయులు ఈ గ్రామానికే వన్నె తెస్తున్నారు.

సత్తెనపల్లి, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి) : ఒకే ఇంటిలో ఇద్దరు, ముగ్గురు ఉపాధ్యాయులు కూడా ఉన్నారు. ఉపాధ్యాయవృత్తిలో ఉన్న వారి తల్లిదం డ్రులంతా ఎక్కువగా వ్యవసాయ కూలీలు, చిన్న వ్యాపారాలు చేసుకొనేవారే. సాధారణ ,దిగువ, మధ్య తరగతి వారు నివసించే ఈ గ్రామంలో రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద ముస్లింలు ఎక్కువగా ఉన్నారు. ప్రతి డీఎస్సీలోను ముస్లింపాలెంకు చెందిన యువతీ యువకులు ఉపాధ్యాయ పోస్టులకు ఎంపికవుతున్నారు. కొమెరపూడిలో 10వ తరగతి వరకు చదువుకొని అక్కడి నుంచి సత్తెన పల్లిలో ఇంటర్ పూర్తి చేసి బీఈడీ పూర్తిచేసిన వారిలో ఎక్కువ మంది ఉపాధ్యాయవృత్తిలోనే ఉన్నారు. ప్రభుత్వం ఉర్దూ టీచర్ పోస్టులను ఎక్కువగా భర్తీ చేస్తుండటంతో.. ఇంటర్ మీడియట్‌లో రెండవ లాంగ్వేజ్‌గా 'ఉర్దూ' తీసుకుని, ఇంటర్ అనంతరం బీఈడీలో కూడా ఉర్దూ పూర్తిచేసి ఉపాధ్యాయవృ త్తిలో స్థిర పడుతున్నారు. దీంతో ఆ గ్రామంలో చదువుకునే యువత దృష్టి ఉపాధ్యాయ వృత్తిపైనే పడింది. పది మంది వరకు విశ్రాంత ఉపాధ్యాయులు ఉన్నారన్నారు.

బోధనపై మక్కువతో..

గ్రామంలోని ఐదారు ముస్లిం కుటుంబాల్లో భార్యాభర్తలు, అన్నదమ్ములు, అక్కా చెల్లెలు, అన్నా చెల్లెలు ఉపాధ్యాయులుగా ఉండటం విశేషం. ఈ తరం వారు వారిని చూసి బోధనపై ఎక్కువగా మక్కువ పెంచుకున్నారు. టీటీసీ, బీఈడీ లాంటి చదువులు చదివి బోధనలో స్థిర పడుతున్నారు. ముస్లింపాలెంలో ఎక్కువగా యువతీ యువకులు ఉపాధ్యాయ కొలువు పొందాలన్నదే లక్ష్యంగా చదివారు. నాలుగు వందల వరకు ముస్లిం కుటుంబాలు ఉంటే మూడు వందల కుటుంబాల్లో ఒక రిద్దరు డిగ్రీలు, పీజీలు, టీటీసీ, బీఈడీ చేశారంటే నాటి యువతలో బోధనపై వారికి ఎంత మక్కువ ఉందో అర్థమవుతుంది.

ఎంతో గర్వంగా ఉంది



మా తండ్రి ఉపాధ్యాయునిగా పని చేశారు. నేను కూడా ఉపాధ్యాయ వృత్తిపై మక్కువతో బీఈడీ పూర్తి చేసిన అనంతరం డీఎస్సీలో ఉపాధ్యాయురాలిగా ఎంపికై క్రోసూరు మండలం అనంతవరం పాఠశాలలో పని చేస్తున్నాను. ఉపాధ్యాయ వృత్తి ద్వారా భావి భారత పౌరులను తీర్చిదిద్దే అవకాశం లభించటం సంతోషంగా ఉంది. మా గ్రామంలో ఉన్నంత మంది ఉపాధ్యాయులు బహుశ ఎక్కడ ఉండరేమో. ఈ విషయాన్ని మేము బయట ఎక్కడైనా చెప్పుకోవాలన్నా ఎంతో గర్వంగా ఉంటుంది.

-షేక్ రజియా బేగం, సెకండరీ గ్రేడు టీచర్, అనంతవరం

ఎందరికో ఓనమాలు నేర్పిన పాఠశాల : జీ సదాశివరెడ్డి, దొడ్లేరు



ఉపాధ్యాయ వృత్తిలో గౌరవం ఎక్కువగా లభిస్తుంది. ఉపాధ్యాయ వృత్తిపై మక్కువతో బీఈడీ పూర్తి చేసి డీఎస్సీలో ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యాను. క్రోసూరు మండలం దొడ్లేరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్నాను. కొమెరపూడికి జిల్లా పరిషత్ హైస్కూల్ గుండె కాయ లాంటిది. నా లాగా ఎంద రికో ఓనమాలు నేర్పి ఉద్యోగులుగా తీర్చిదిద్దింది.

తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు



మా గ్రామంలో ఉపాధ్యాయ ఉద్యోగం చేసే వారి సంఖ్య ఎక్కువ. వీరే కాకుండా ఇతర ఉద్యోగస్తులు కూడా ఉన్నారు. వీరందరినీ కొమెరపూడి హైస్కూల్ ఉపాధ్యాయులు తీర్చిదిద్దారు. హైస్కూల్ చదువులు అయిపోయిన తర్వాత బయట చదువుకొని ఉద్యోగాలు సంపాదిస్తున్నారు. ఇది చాలా సంతోషం.

యర్రా వెంకటేశ్వరరావు, పాలకేంద్రం అధ్యక్షుడు, కొమెరపూడి

ఏ ఊరిలో లేరు : దేవరకొండ వెంకటరావు, మాజీ సర్పంచ్, కొమెరపూడి



మా గ్రామంలో ఉన్నంత మంది ఉద్యోగులు ఏ ఊరిలో ఉండరు. ఎక్కువ మంది ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నారు. అందులో ముస్లింపాలెంలోని యువతీ యువకులు ఎక్కువగా ఉన్నారు. ఇంకా సచివాలయ ఉద్యోగులు, మిలటరీలో పని చేసే వారు, పోలీసు శాఖలో పని చేసే వారు కూడా ఉన్నారు. ఈ విషయాన్ని మేము బయట చెప్పుకోవాలంటే ఎంతో గర్వంగా ఉంటుంది.

ఐదుగురినీ బీఈడీ చదివించారు : ఎస్‌ఎం రెహ్మాన్, సెకండరీ గ్రేడ్ టీచర్, ఫణిదం



మానాన్న ఉపాధ్యాయుడు. మేము ఐదుగురు సంతానం. ముగ్గురు అబ్బాయిలు, ఇద్దరు అమ్మాయిలు. అందరినీ బీఈడీ చదివించారు. ముగ్గురూ ఉపాధ్యాయులుగా పని చేస్తున్నాం. ఒక అమ్మాయి కూడా సెకండరీ గ్రేడ్ టీచర్. తక్కువ జీతంతో మానాన్న కష్టపడి చదివించాడు. క్రమశిక్షణగా చదివి ఉపాధ్యాయ ఉద్యోగాలను మెరిట్‌లో సాధించినందుకు సంతోషంగా ఉంది.

రైతు కూలీ కుటుంబం మాది : షేక్ హజరాబీ, సెకండరీ గ్రేడ్ టీచర్, కంకణాలపల్లి



రైతు కూలీ కుటుంబం మాది. మా ఇంట్లో ఐదుగురు మగపిల్లలు, ముగ్గురు ఆడపిల్లలు. తల్లిదండ్రులు కూలీ పనులు చేసుకుంటూ మమ్మల్ని కష్టపడి చదివించారు. నేను బీఈడీ పూర్తి చేసి 2008లో డీఎస్సీలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా ఎంపికయ్యాను. సత్తెనపల్లి మండలం కంకణాలపల్లి పాఠశాలలో పని చేస్తున్నాను. గ్రామంలోని ముస్లిం పిల్లలంతా ప్రభుత్వ హైస్కూల్‌లో చదివి మంచి స్థాయికి ఎదిగాం. ప్రభుత్వ ఉద్యోగాలు పొందటానికి ముస్లిం పాలెంలో యువత ఎక్కువగా పోటీ పడతారు.

ఆధునికంగా.. అమరావతి

(5వ పేజీ తరువాయి)

విమానాశ్రయానికి ఒక ఫీడర్ కేటాయించి విద్యుత్ అవసరాలు తీరుస్తున్నామన్నారు. పెడన సబ్‌స్టేషన్‌తో ఆక్వా పరిశ్రమకు మేలు జరుగుతుందన్నారు. శ్రీకాకుళం సబ్‌స్టేషన్‌తో కొబ్బరి పరిశ్రమకు ఊతం లభిస్తుందని చెప్పారు. బేతంచర్ల సబ్ స్టేషన్‌తో నంద్యాల హార్టికల్చర్ హబ్ అభివృద్ధి చెందుతుందని, గ్రీన్‌ఎనర్జీకి ఊతం లభిస్తుందని చెప్పారు.



సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవానికి హాజరైన ప్రజలు

చెలరేగిపోతున్న వైసీపీ సోషల్ మీడియా

వైసీపీ సోషల్ మీడియా మూకలు అడ్డూ అదుపు లేకుండా చెలరేగిపోతున్నాయని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. నా గురించి, హోమ్ మంత్రి అనిత, ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్, ఆయన పిల్లలు, న్యాయమూర్తుల కుటుంబాల గురించి విచ్చలవిడిగా పోస్టులు పెట్టి ఇష్టారాజ్యంగా దాడులు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. వైసీపీకి వాత పెట్టడం ఖాయమన్నారు. రౌడీలు, గూండాలు ఏ ముసుగులో ఉన్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. విచ్చలవిడిగా పోస్టులు పెడుతూ భావప్రకటనా స్వేచ్ఛ అంటే ఊరుకోబోమని తేల్చిచెప్పారు. ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టి 11 సీట్లకు కుదించి ఇంట్లో కూర్చోబెట్టినా వారికి బుద్ధి రాలేదన్నారు. రాజకీయ విమర్శలు మాని వ్యక్తులు, కుటుంబాలపై తప్పుడు ప్రచారాలు చేస్తే ప్రతిఒక్కరిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ జగన్ పాడు చేసిన అమరావతి అభివృద్ధికి శ్రీకారం చుట్టామని తెలిపారు. అండర్ గ్రౌండ్ కేబుల్‌తో అమరావతిని అద్భుత నగరంగా తీర్చి దిద్దాలని చంద్రాబాబు భావిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, గుమ్మడి సంధ్యారాణి, విద్యుత్ శాఖ చీఫ్ సెక్రటరి కే.విజయానంద్, ఏపీ జన్కో ఎండీ చక్రధర్‌బాబు, గుంటూరు కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఎమ్మెల్యే గళ్లా మాధవి, జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టీనా అధికారులు, రాజధాని రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

ఆత్మాభిమానానికి ప్రతీక అమరావతి : కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

సభలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ అమరావతి తెలుగు ప్రజల ఆత్మాభిమానానికి ప్రతీక అన్నారు. చంద్రబాబు దార్శనికతతోనే అమరావతికి రూ.15 వేల కోట్ల గ్రాంటు వచ్చిందన్నారు. 2 వేల కోట్లతో రైల్వే లైను, ఈఎస్ఐ ఆస్పత్రి వచ్చిందని తెలిపారు. అమరావతిని విధ్వంసం చేసిన వైసీపీకి ఆ ప్రాంతంలో ఒక్క ఓటు కూడా పడకూడదని తెలిపారు. గత ప్రభుత్వం కక్ష సాధింపుతో పీపీఏలు రద్దు చేసి, 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై వేల కోట్ల భారం మోపిందన్నారు.

అభివృద్ధి పథంలో : మంత్రి కందుల దుర్గేశ్

సభలో గుంటూరు జిల్లా ఇన్‌చార్జి మంత్రి కందుల దుర్గేశ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఖజానా మొత్తాన్ని ఖాళీ చేసిపోతే 4 నెలల్లో కూటమి ప్రభుత్వం అద్భుతాలు చేస్తుందన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథాన దూసుకుపోతోందన్నారు. నాణ్యమైన విద్యుత్ ద్వారా వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు, ప్రజల జీవన ప్రమాణాలు అభివృద్ధి చెందుతాయని చెప్పారు.

ఏడాదిలో ప్రాజెక్టులు పూర్తి : మంత్రి గొట్టిపాటి

సభలో ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో ఇంధనరంగం నిర్వీర్యమైపోయిందన్నారు. ఇప్పుడు ప్రారంభించిన ప్రాజెక్టులతోపాటు, శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులను ఏడాదిలోపు పూర్తి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రజలకు మెరుగైన విద్యుత్ అందిస్తామన్నారు. అండర్‌గ్రౌండ్ విద్యుత్ లైన్లతో ప్రపంచస్థాయి నగరంగా అమరావతిని తీర్చిదిద్దుతామన్నారు.

రేషన్ దందాపై మంత్రి నజర్

- సత్తెనపల్లి, మేడికొండూరు, వట్టిచెరుకూరుల్లో తనిఖీలు
- రైస్‌మిల్లుల్లో 1000 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం గుర్తింపు

(5వ పేజీ తరువాయి)

మహిళలతో నిత్యావసరాల ధరల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత ఆయన మిల్లుల తనిఖీలకు బయల్దేరడంతో మిల్లర్లు, అధికారులు ఖంగుతిన్నారు. అచ్చంపేటరోడ్డులోని అంజనేయ ట్రేడర్స్ రైస్ మిల్లుకు తాళాలు వేయడంతో వాటిని పగలగొట్టి మంత్రి, లోపలకు వెళ్లారు. మిల్లులో పెద్ద ఎత్తున రేషన్ బియ్యం నిల్వలు, రేషన్ బియ్యం గోతాలను గుర్తించారు. మంత్రి రాకను తెలుసుకున్న మిల్లు నిర్వాహకులు పాత బిల్లులను, కొన్ని రేషన్ బ్యాగ్‌లను తగలబెట్టగా వాటిని ప్రత్యక్షంగా చూసిన మంత్రి వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దఎత్తున నిల్వలు ఉన్నా ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వని అధికారులపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని జేసీకి ఆదేశాలు జారీ చేశారు.

రైస్ మిల్లులోనే ఎండీయూ వాహనం

మేడికొండూరు: మేడికొండ మండలం పేరేచర్ల పరిధిలోని మూడు రైస్ మిల్లులను మంత్రి నాదెండ్ల మనోహర్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఒక రైస్ మిల్లులోని బియ్యం పరీక్షకు పంపగా అవి చౌక బియ్యమేనని తేలడంతో స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయాలని ఆదేశించారు. శ్రీలక్ష్మీ గణపతి రైస్ మిల్లులో ఇంటింటికి రేషన్ సరఫరా చేసే వాహనం(ఏపీ 37 టీక్యూ 7793) ఉండడంతో ఆయన ఆశ్చర్యపోయారు. డ్రైవర్‌ను అరెస్టు చేసి వాహనాన్ని స్వాధీనం చేసుకోవాలని పోలీసులను ఆదేశించారు. అనంతరం వెంకటేశ్వర ట్రేడర్స్ అనే రైస్ మిల్లు సిబ్బంది మంత్రి రాకను ఊహించి సీఎంఆర్ రైస్ బ్యాగ్ ట్యాగ్‌లను దహనం చేయగా గమనించి యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బందిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేయాలని పోలీసులను మంత్రి ఆదేశించారు. ఆ మిల్లులో బియ్యాన్ని పరీక్షలకు పంపగా రేషన్ బియ్యం అనే తేలడంతో స్వాధీనం చేసుకుని మిల్లును సీజ్ చేశారు. విఘ్నేశ్వర రైస్ మిల్లులో టార్చ్ లైట్ వెలుగులో బియ్యాన్ని, రికార్డులను పరిశీలించారు. ఈ తనిఖీల్లో మంత్రి గుంటూరు, పల్నాడు జేసీలు బార్గవ్ తేజ, తూనికలు, కొలతల శాఖ అధికారులు, మేడికొండూరు తహశీల్దార్ కళ్యాణి, పౌరసరఫరాల శాఖ అధికారరులున్నారు. వట్టిచెరుకూరు మండలం అనంతవరప్పాడులోని శ్రీవల్లి రైస్ మిల్లులో తనిఖీలు చేపట్టిన మంత్రి 12 టన్నుల రేషన్ బియ్యాన్ని గుర్తించారు.



పేరేచర్ల : వెంకటేశ్వర ట్రేడర్స్ రైస్ మిల్లులో బియ్యం తనిఖీ చేస్తున్న మంత్రి మనోహర్

పేదల బియ్యం ఇతర దేశాలకు

ఆకస్మిక తనిఖీల అనంతరం మంత్రి మనోహర్ విలేకర్లతో మాట్లాడుతూ పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయన్నారు. పేద ప్రజల వద్ద తక్కువ ధరకు వ్యాపారులు బియ్యాన్ని కొని ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నారన్నారు. రేషన్ బియ్యం సరఫరాను రాజమార్గంగా చేసుకుని కొంత మంది ఎక్కడికక్కడ మాఫియాలాగా తయారయ్యారన్నారు. వీటిని ప్రక్షాళన చేస్తామన్నారు. తనిఖీల్లో ప్రాథమికంగా వెయ్యి మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం దొరికిందని, మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. సత్తెనపల్లిలోని ఐదు మిల్లుల నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామన్నారు.



సత్తెనపల్లి : ఓ దుకాణం వద్ద టీ తాగుతూ ధరలపై మహిళను ప్రశ్నిస్తున్న రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

భూమితో బంధం తెగుతోంది



- 70 శాతం మంది సాగుకు దూరమయ్యారు
- యుద్ధానికి వెళ్లే సైనికుడిలా రైతు వెన్నుతట్టే వాళ్లు కావాలి
- ఐదు వేల ఎకరాలకు ఒక సైంటిస్ట్ కావాలి
- పెట్టుబడి.. దిగుబడి మధ్య ఉన్న అంతరం తగ్గించాలి
- వ్యవసాయానికి పూర్వ వైభవం రావాలి
- ప్రముఖ రైతు శాస్త్రవేత్త నెక్కంటి సుబ్బారావు

ఫిలిప్పీన్స్ ప్రెసిడెంట్ అధికారిక నివాసంలో నెక్కంటి సుబ్బారావు నిలువెత్తు ఫోటో ఇప్పటికీ కనిపిస్తుంది. కరువు వచ్చి ప్రపంచం ఆకలితో చచ్చిపోతుంటే సాగులో శాస్త్రవేత్తలు చేయలేని అద్భుతాలు రైతుగా ఆయన చేసి పలువురుకి పట్టెడన్నం పెట్టినందుకు దక్కిన గౌరవ మది. 1967లో వచ్చిన హరిత విప్లవానికి ఆయనే నాంది అయ్యారు. ఇంటర్నేషనల్ రైస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ తయారు చేసిన ఐఆర్-8 వరి వంగడానికి ఆయనే బ్రాండ్ అంబాసిడర్‌గా మారి ఆకలితో లక్షలాది మంది చనిపోయిన పశ్చిమ బెంగాల్ సహా, యావత్ భారతావనికి కడుపు నింపారు. సుబ్బారావు సాగు స్ఫూర్తికి మంత్ర ముగ్ధులైన 50 మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు, దేశ, విదేశాల వ్యవసాయ సైంటిస్టులు పశ్చిమగోదావరి జిల్లాలోని ఆచంట వచ్చి వెళ్లారు.

గుంటూరు సిటీ, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఇప్పటికీ ప్రపంచంలో ఏ కొత్త వరి వంగడం వచ్చినా ఆయన దగ్గరకు పరిశీలనకు వస్తుంది. 90 పదుల వయసులో కూడా ఆయన 25 ఎకరాల్లో వరి సాగు చేస్తూ అధిక దిగుబడులు సాధిస్తున్నారు. 16 నేషనల్ అవార్డు లు, 3 ఇంటర్నేషనల్ అవార్డులు పొందిన ఆయన ఇప్పటికీ రోజుకు 16 గంటలు వ్యవసాయం గురించే మాట్లాడతారు. అంత పెద్ద వయస్సులో నడిచొస్తున్న వ్యవసాయ యూనివర్సిటీలా అనిపించే నెక్కంటి సుబ్బారావును ఆచార్య ఎన్ జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ ఏడాది ఉత్తమ రైతు పురస్కారానికి ఎంపిక చేసింది. గురువారం ఎన్‌జీరంగా 124వ జయంతిని పురస్కరించుకుని ఆయనను ఘనంగా సన్మానించి, పురస్కారం అందజేసింది. ఈ సందర్భంగా ప్రముఖ రైతు శాస్త్రవేత్త నెక్కంటి సుబ్బారావు ఇప్పటి సాగు పరిస్థితులపై 'ఆంధ్రజ్యోతి' తో మాట్లాడారు.

ప్రస్తుత సాగు పరిస్థితి ఎలా ఉంది ?

సుబ్బారావు: ఇప్పుడు సాగు పరిస్థితులు అంత ఆశాజనకంగా లేవు. నూటికి 70 శాతం మంది పొలాలు కౌలుకు ఇచ్చి విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారు. ఎక్కువ భూమి కౌలు రైతుల చేతిలోనే ఉంది. భూమికీ యజమానితో ఉన్న బంధం తెగిపోతోంది. దాన్ని పునరుద్ధరించాలి. కారణం ఏదైనా కావచ్చు కానీ సాగు విస్తీర్ణం పడిపోతే రాష్ట్రం దుర్భిక్షం అవుతుంది. మిగిలిన అన్ని రంగాల్లో పురోగతి సాధించి ఇక్కడ ఫెయిల్ అయితే ఆ నష్టం ఏమి చేసినా పూడ్చలేము.

ఎక్కువ మంది సాగుకు దూరం కావటానికి కారణం?

నెక్కంటి : కారణాలు అనేకం. కొందరు పిల్లలు దగ్గరకు అని వెళ్లిపోతున్నారు. కొందరు సాగు గిట్టుబాటు కావడం లేదని దూరం అవుతున్నారు. పెట్టుబడికీ దిగుబడికీ మధ్య పెద్ద అంతరం ఏర్పడింది. నేను సాగులో అడుగుపెట్టినప్పుడు అసలు మాకు ఎరువుల సంగతి తెలియదు. గోదావరి నుంచి వచ్చే నీళ్లు ఎర్రగా ఒండ్రు మట్టి తో వచ్చేవి. ఫిలిప్పీన్స్ తయారు చేసిన ఐఆర్-8 వరి వంగడం మొదట కోయంబత్తూరు వెళ్ళింది. అక్కడ మిగిలిన నారు తెచ్చి నేను సాగు చేశాను. వాళ్ళు ఎరువులు, మందులు ఎక్కువగా కొట్టారు. దాంతో ఎకరాకు 25 బస్తాలు దిగుబడి వచ్చింది. నేను ఏమి వాడలేదు ఎకరాకు 40 బస్తాలు దిగుబడి వచ్చింది. అది చూసే దేశం అంతా నా చుట్టూ తిరిగింది. ఇప్పుడు ఎంత ఎక్కువ ఎరువులు, పురుగు మందులు వాడితే అంత మంచి రైతు అంటున్నారు. ఈ ధోరణి మారాలి. భూమి తల్లిని కాపాడాలి.అవసరం ఉన్నా లేకున్నా వాడుతున్న రసాయన ఎరువులు, మందుల వల్ల నేల నిస్సారం అవుతుంది. ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలు పెరగాలి.

సాగు శాతం పెంచాలంటే?

సుబ్బారావు: అది ప్రభుత్వం చేతుల్లో మాత్రమే ఉంది. అనేక రంగాలను ప్రోత్సహిం చటానికి ఏవిధంగా అయితే సబ్సిడీ లు ఇస్తున్నారో ఇక్కడ కూడా అంతకంటే ఎక్కువ ఇవ్వాలి. సాగుచేసే రైతులను ప్రోత్సహించాలి. పండించిన పంటకు మద్దతు ధర ఇవ్వాలి. ఆ మద్దతు ధర నిర్ణయం రైతుల సమక్షంలో జరగాలి.ఏసీ గదుల్లో కూర్చొని నిర్ణయించే మద్దతు ధర వల్ల రైతుకు కష్టానికి తగిన ఫలితం రాదు. ప్రస్తుతం 30 వేల ఎకరాలకు ఒక వ్యవసాయ అధికారి ఉ న్నారు. ఆయన ఎంత భూమిని పరీక్షించగలడు. ఎంత మందికి సరైన సమయంలో సల హాలు ఇవ్వగలడు. ఆ విధానం మారాలి. ప్రతి 5 వేల ఎకరాలకు ఒక శాస్త్రవేత్త కావాలి. యుద్ధానికి వెళ్లే సైనికుడ్ని వెన్ను తట్టి పంపినట్లు రైతును అలా వెన్ను తట్టే వాళ్ళు కావాలి. రైతు చెయ్యి ఎప్పుడూ పైన ఉంటేనే రాష్ట్రం సుభిక్షం అవుతుంది. అందరూ సాఫ్ట్‌వేర్, హార్డ్ వేర్లు అయితే అన్నం ఎవరు పెడతారు. కాబట్టి మన ఆలోచన ధోరణిలో కొంత మార్పు రావాలి. తల్లిదండ్రులు వాళ్ళ పిల్లలు రైతులు అయినందుకు గర్వపడే రోజులు రావాలి.

వైసీపీకి సుచరిత గుడ్ బై

- జగన్‌కి చెప్పి వచ్చిన మాజీ హోంమంత్రి
- తాడికొండకు కొత్త ఇన్‌చార్జ్ కోసం అన్వేషణ



గుంటూరు, నవంబరు 7(ఆంధ్ర జ్యోతి): వైసీపీకి మాజీ హోం మంత్రి మేకతోటి సుచరిత గుడ్ బై చెప్పారు. రెండు రోజుల క్రితం వైసీపీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి జగన్‌ను కలిసిన సుచరిత తాను ఇక రాజకీయాల్లో కొనసాగలేనని చెప్పినట్లు తెలిసింది. ఆరోగ్యం కూడా అంతగా సహకరించడం లేదని అందువల్ల తాడికొండ ఇన్‌చార్జ్ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు తెలియజేశారు. గత ఎన్నికల్లో ఆమె తాడికొండ నుంచి పోటీ చేసి ఓడిపోయిన విషయం తెలిసిందే. కొద్ది రోజుల క్రితం ఆమె జనసేనలో చేరబోతున్నట్లు ప్రచారం జరగ్గా ఆమె ఖండించారు. గత ఎన్నికల్లోనే ఆమె పోటీకి అంతగా సుముఖత చూపలేదు. వాస్తవానికి ఆమె సొంత నియోజకవర్గం ప్రత్తిపాడు అనే చెప్పవచ్చు. ఆ నియోజకవర్గం నుంచే ఆమె 2009, 2012, 2014, 2019 ఎన్నికల్లో పోటీ చేశారు. 2014 ఎన్నికల్లో మినహా మిగతా మూడు ఎన్నికల్లో గెలుపొందారు. 2019 ఎన్నికల్లో విజయం సాధించిన తరువాత ఆమెను జగన్ తన కేబినెట్‌లోకి తీసుకొని కీలకమైన హోం శాఖను అప్పగించాడు. మంత్రి పదవిలో రెండున్నరేళ్ళ పాటు కొనసాగినప్పటికీ తనకు ఎటువంటి పవర్ లేకుండా చేశారని అప్పట్లోనే ఆమె మనస్థాపానికి గురయ్యారు. పైగా పూర్తి కాలం మంత్రిగా పనిచేసే అవకాశం కూడా ఇవ్వకుండా మధ్యలోనే తప్పించి ఇదే జిల్లా నుంచి విడదల రజనీకి మంత్రి పదవి కట్టబెట్టటంతో ఆమె అవమానానికి గురయ్యారు. 2024 ఎన్నికల్లో ప్రత్తిపాడు నుంచి తిరిగి పోటీ చేయాల్సిన సుచరిత అక్కడ నుంచి పోటీ చేసేందుకు అంగీకరించలేదు. మంత్రిగా ఆమె ఉన్న సమయంలో కుటుంబీకుల వ్యవహారం మూలంగా నియోజకవర్గంలో సొంత పార్టీలోనే వ్యతిరేకత రావటంతో తిరిగి అక్కడ పోటీ చేసినా గెలవలేననే భయంతో వెనుకంజ వేసింది. అదే సమయంలో తాడికొండ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న ఉండవల్లి శ్రీదేవి జగన్‌కు ఝలక్ ఇచ్చి పార్టీని వీడటంతో సుచరితను తాడికొండకు వలస తీసుకెళ్ళటం జరి గింది. తాడికొండలో ఓటమి అనంతరం ఆమె నియో జకవర్గానికే కాకుండా పార్టీ కార్యక్రమాలకు కూడా దూరంగా ఉంటున్నారు. ఇటీవల రెండు పర్యాయాలు జగన్ జిల్లా పర్యటనకు వచ్చినప్పటికీ ఆమె ఆ కార్య క్రమాల్లో పాల్గొనలేదు. ఈ నేపథ్యంలో ఆమె బుధ వారం జగన్‌ను కలిసి రాజకీయాల నుంచి తప్పుకుం టున్నట్లు తెలిపారు. తాడికొండకు కొత్త ఇన్‌చార్జ్ కోసం జగన్ అన్వేషిస్తున్నారు.




ప్రమాణ స్వీకార మహోత్సవ శుభాకాంక్షలు










శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్ గారు
తాడికొండ నియోజకవర్గ శాసనసభ్యులు



శ్రీ పెమ్మసాని చంద్రశేఖర్ గారు
కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్
శాఖల సహాయక శాఖామాత్యులు



నిరంతర శ్రామికుడు, మృదుస్వభావి,
స్నేహశీలి, నిగర్వి, సామాజిక సేవా కార్యక్రమాల్లో
ముందుండే మాకు అత్యంత ఆప్తులు,
నాట్కో సంస్థ వైస్ చైర్మన్

శ్రీ నన్నపనేని సదా శివరావు గారు

తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) బోర్డు సభ్యులుగా
నేడు ప్రమాణ స్వీకారం చేయుచున్న సందర్భంగా వారికి
ఇవే మా హార్థిక శుభాభినందనలు

శ్రీ నన్నపనేని సదాశివరావు గారు
తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు





జొన్నలగడ్డ కిరణ్ కుమార్
తుళ్లూరు మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు



ఉప్పలపాటి సాంబశివరావు
టిడిపి నాయకులు, తుళ్లూరు మండలం



బండ్ల పట్టాభి రామయ్య
తుళ్లూరు గ్రామ మాజీ టిడిపి అధ్యక్షులు



జమ్ముల హరికిరణ్ (బాబి)
టిడిపి నాయకులు, తుళ్లూరు



జొన్నలగడ్డ శంకరరావు
తుళ్లూరు లిఫ్ట్ ఇరిగేషన్ మాజీ అధ్యక్షులు
తుళ్లూరు ఎడ్యుకేషన్ సొసైటీ కరస్పాండెంట్ & సెక్రటరీ



కాటా అప్పారావు
తుళ్లూరు గ్రామ టిడిపి అధ్యక్షులు



పాటిబండ్ల జయకృష్ణ
తుళ్లూరు మండల తెలుగుయువత మాజీ అధ్యక్షులు




మూల్పూరి రాంబాబు
టిడిపి నాయకులు, తుళ్లూరు



జమ్ముల అనిల్‌కుమార్
టిడిపి నాయకులు, తుళ్లూరు



నెలకుదిటి చంద్రశేఖర్ (చందు)
తుళ్లూరు మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు
తాడికొండ నియోజకవర్గ ఆర్టీఎస్ కో-ఆర్డినేటర్



కొల్లి నరేంద్ర
టిడిపి నాయకులు, తుళ్లూరు



బొర్రా సాంబశివరావు
టిడిపి నాయకులు, తుళ్లూరు



మోదేపల్లి చంద్రశేఖర్
టిడిపి నాయకులు, తుళ్లూరు

ప్రమాణ స్వీకార మహోత్సవ శుభాకాంక్షలు





శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్ గారు
తాడికొండ నియోజకవర్గ శాసనసభ్యులు

శ్రీ పెమ్మసాని చంద్రశేఖర్ గారు
కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖల సహాయక శాఖామాత్యులు



మానవసేవే మాధవసేన అని స్వశక్తితో నిరూపించిన మానవతావాది, దొండపాడు గ్రామంలో ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించి, కృషి పట్టుదలతో అంచెలంచెలుగా ఎదిగి, జన్మభూమి ఋణం తీర్చుకొనుటకు గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి గ్రామ సర్వతోముఖాభివృద్ధికి అంకితమై, వైద్యం పేదలందరికి చేరువ అవ్వాలనే సంకల్పంతో నిత్యం శ్రమిస్తున్నమా ఆప్తమిత్రుడు, శ్రేయోభిలాషి, నాట్కో ఫార్మా కార్యనిర్వాహక ఉపాధ్యక్షులు

శ్రీ నన్నపనేని సదాశివరావు గారు

నేడు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్‌గా పదవీ ప్రమాణ స్వీకారం చేస్తున్న శుభసందర్భంగా వారికివే

మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

ముమ్ముందు మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనసారా కోరుకుంటూ....



మాన్యశ్రీ నన్నపనేని సదాశివరావు గారు

నాట్కో కార్యనిర్వాహక ఉపాధ్యక్షులు, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డ్ మెంబర్

కొల్లి అంకమ్మరావు దొండపాడు	**కొమ్మినేని శివయ్య** దొండపాడు గ్రామ మాజీ సర్పంచ్	**కొమ్మినేని కోటేశ్వరరావు** దొండపాడు
పోలు కోటేశ్వరరావు దొండపాడు (రియల్ ఎస్టేట్)	**నెల్లూరి సురేంద్ర** దొండపాడు	**కొమ్మినేని వెంకటేశ్వరరావు** S/o గోపయ్య, దొండపాడు
చనుమోలు శివలింగయ్య బోరుపాలెం గ్రామ మాజీ సర్పంచ్	**చనుమోలు రవిబాబు** బోరుపాలెం	**జొన్నలగడ్డ నాగమల్లేశ్వరరావు** బోరుపాలెం
గుజర్లపూడి సాంబశివరావు నేలపాడు	**పావులూరి కృష్ణ కుమార్** గుంటూరు - ఏపీ కాటన్ అసోసియేషన్ మాజీ సెక్రటరీ	**నెలకుదిటి సాంబశివరావు** S/o వీరయ్య, దొండపాడు
కొమ్మినేని కోటేశ్వరరావు (కెకె) హరిశ్చంద్రపురం	**కాకర్ల నాగేశ్వరరావు** తుళ్లూరు, (సింహాద్రి స్టీల్స్)	**పిన్నక అప్పారావు** వడ్డమాను
రావిపాటి వెంకట్రావు హైద్రాబాద్	**కోటపాటి నరేష్** దొండపాడు	**మామిళ్లపల్లి శివరామకృష్ణ** రాయపూడి

గుంటూరు రూరల్ వార్తలు

◆ మంగళగిరి ◆ తాడికొండ ◆ ప్రత్తిపాడు

ప్రకాశం బ్యారేజి దిగువకు 3625 క్యూసెక్కులు

తాడేపల్లి టౌన్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఎగువన ప్రాజెక్టుల నుంచి నీటి విడుదల తగ్గడంతో ప్రకాశం బ్యారేజి వద్ద వరద ఉధృతి స్వల్పంగా కొనసాగుతోంది. ఎగువన ఉన్న పులిచింతల ప్రాజెక్టు ప్రధాన వాగుల నుంచి 18 వేల 642 క్యూసెక్కుల వరద నీరు గురువారం ప్రకాశం బ్యారేజి వద్దకు చేరుతున్నట్టు నీటిపారుదల శాఖ జేఈ రాజేష్ తెలిపారు. బ్యారేజి రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండగా 5 గేట్లను అడుగు మేర ఎత్తి దిగువకు 3 వేల 625 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అలాగే తూర్పు డెల్టా కాలువలకు 8 వేల 405 క్యూసెక్కులు, పశ్చిమ డెల్టా కాలువకు 6 వేల 522 క్యూసెక్కుల నీటిని, గుంటూరు ఛానల్‌కు 90క్యూసెక్కుల నీటిని వదులు తున్నట్టు జేఈ తెలిపారు.

పశ్చిమ డెల్టాకాల్వకు 6522 క్యూసెక్కులు

దుగ్గిరాల, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి) : ప్రకాశం బ్యారేజి నుంచి పశ్చిమ డెల్టా కాల్వకు 6522 క్యూసెక్కుల సాగునీటిని గురువారం విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజి వద్ద 12.0 అడుగుల నీటిమట్టం ఉండగా దిగువ సముద్రంలోకి 3625 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి హైలెవెల్ ఛానల్‌కు 286 క్యూసెక్కులు, రేపల్లె కాల్వకు 1279 క్యూసెక్కులు, తూర్పు కాల్వకు 660 క్యూసెక్కులు, పశ్చిమ కాల్వకు 194 క్యూసెక్కులు, నిజాంపట్నం కాల్వకు 433 క్యూసెక్కులు, కొమ్మమూరు కాల్వకు 3040 క్యూసెక్కులనీరు విడుదల చేస్తున్నారు.

119 బస్తాల పసుపు విక్రయం

దుగ్గిరాల, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): స్థానిక పసుపు మార్కెట్ యార్డులో గురువారం జరిగిన వేలంలో 119 బస్తాల పసుపును రైతులు వ్యాపారులకు విక్రయించారు. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్ఠ ధర రూ.8,350, గరిష్ఠ ధర రూ.10,000, మోడల్‌ధర రూ.10,000 పలికాయి. కాయ క్వింటాల్‌కు కనిష్ఠధర రూ. 8,350, గరిష్ఠధర రూ.10.000 మోడల్‌ధర రూ.10,000 పలికాయి.

కళాశాలకు ఎన్నారై సభ్యులు



కళాశాల ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ఎన్నారై సభ్యులు

పెదనందిపాడు, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): స్థానిక పీఏఎస్ కళాశాలను ఎన్నారై సభ్యులు గురువారం సందర్శించారు. కళాశాలలో ఎంపీ నిధులతో నిర్మిస్తున్న నూతన భవనాన్ని, కళాశాలలోని క్రీడా ప్రాంగణాన్ని, ల్యాబ్‌లను, లైబ్రరీని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నారై డాక్టర్ దొడ్డపనేని బాబురావు, కానూరి శేషుబాబు, గడిపూడి రాయుడులు విద్యార్థులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. కళాశాలలో కమిటీ సభ్యులు విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్యనందిస్తున్నారని, విద్యార్థులు దీనిని సద్వినియోగించుకోవాలని తెలిపారు. 54సంవత్సరాల క్రితం కళాశాలను నిర్మించి ఎంతో మంది ఉన్నతికి బాటలు వేసేందుకు కృషిచేసిన పాలకవర్గ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. త్వరలో ఈ కళాశాలలో కొత్త కోర్సులు అందుబాటులో తీసుకురానున్నట్లు అధ్యక్షుడు కాళహస్తి సత్యనారాయణ తెలిపారు. అనంతరం వారిని కమిటీ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు కాళహస్తి సత్యనారాయణ (విశ్రాంత ఏఎస్పీ), జాయింట్ సెక్రటరీ నర్రా బాలకృష్ణ, సభ్యులు దాసరి శేషగిరిరావు, సత్యనారాయణ, ప్రిన్సిపాల్ వీరరాఘవయ్య, వ్యాయామ అధ్యాపకులు పాతూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలో 110 దరఖాస్తులు



రైతులు అందజేసిన దరఖాస్తులను పరిశీలిస్తున్న తహసీల్దార్ శంకరబాబు

పెదనందిపాడు, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని వరగానిలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో భూ సంబంధిత సమస్యలను పరిష్కరించాలని రైతులు పెద్దఎత్తున దరఖాస్తులను అందజేశారు. దరఖాస్తులను పరిశీలించి రీ సర్వేలో తలెత్తిన సమస్యలను పరిష్కరిస్తామని తహసీల్దార్ శంకర్‌బాబు తెలిపారు. రైతులు 110 దరఖాస్తులు అందజేసినట్లు తెలిపారు.

రేవేంద్రపాడు-దుగ్గిరాల మధ్య మరమ్మతులకు నోచుకోని రెయిలింగ్

● బకింగ్‌హామ్ కాల్వ అంచున పొంచివున్న ప్రమాదాలు

● భయాందోళనలో వాహనదారులు



రేవేంద్రపాడు-దుగ్గిరాల మధ్య మోరంపూడి, దుగ్గిరాల వద్ద దెబ్బతిన్న బకింగ్‌హామ్‌కాల్వ అంచున రెయిలింగ్

దుగ్గిరాల, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): తెనాలి - విజయవాడ మెయిన్‌రోడ్డులో బకింగ్‌హామ్ కాల్వ అంచున ఉన్న రెయిలింగ్ దెబ్బతినడంతో అటుగా వచ్చే వాహనాలు తరచూ కాల్వ అంచుకు దూసుకెళ్లి ప్రమాదాల బారిన పడుతున్నారు. నిత్యం వందలాది వాహనాలు ప్రయాణించే మెయిన్ రోడ్డులో కాల్వ అంచున దెబ్బతిన్న రెయిలింగ్‌తో భారీ ప్రమాదాలేవైనా జరిగే వరకూ నివారణ చర్యలు తీసుకోరా అంటూ వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఆటోలు, లారీ లు, బస్సులు ప్రమాదవశాత్తూ కాల్వలోకి దూసుకెళ్లిన ప్రమాదాల్లో 20 మంది వరకూ మృతి చెందగా, వందకు పైగా గాయపడి దివ్యాంగులైన వారున్నారు. తుమ్మపూడి వద్ద ఫుట్‌బ్రిడ్జి సమీపంలో కోతకు గురైన రోడ్డువద్ద లారీ కారును ఢీకొన్న ప్రమాదంలో నలుగురు లారీ డ్రైవర్‌తో పాటు కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు నీటమునిగి ఊపిరందక కారులోనే మృతి చెందారు. ఇలా పలు ప్రమాదాలు జరుగుతున్న తరుణంలో ఆంధ్రజ్యోతిలో ప్రచురించిన వరుస కథనాలతో అప్పటి కలెక్టర్, ఎస్పీ, ఆర్‌అండ్‌బీ ఎస్ఈలు పరిస్థితిని తెలుసుకుని, భవిష్యత్తులో ప్రమాదాలు జరుగకుండా శాశ్వత ప్రాతిపదికన మొత్తం 11కి.మీ. మేర రెయిలింగ్‌ను ఏర్పాటు చేశారు. కాగా అప్పటి నుంచి అనేక గుంతలమయమైన రోడ్డుతో పలు ప్రమాదాలు జరిగినప్పటికీ కాల్వలోకి దూసుకెళ్లిన ప్రమాదాల గణనీయంగా తగ్గాయి. అదుపుతప్పిన వాహనాలు రెయిలింగ్‌ను ఢీకొట్టి ఆగిపోవడంతో భారీ ప్రమాదాలు సైతం త్రుటిలో తప్పిన ప్రమాదాలుగా నమోదయ్యాయి. కాగా ప్రస్తుతం రెయిలింగ్ పలు చోట్ల విరిగిపోవడం, కొంతమేర కూలిపోవడంతో, దురదృష్టవశాత్తు ఏవైనా ప్రమాదాలు జరిగితే వాహనాలు నేరుగా కాల్వలోకి దూసుకెళ్లే పరిస్థితి నెలకొంది. అసలే గుంతలమయమైన మెయిన్‌రోడ్డుతో ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులను రాత్రి వేళల్లో ప్రయాణం మరింత ఆందోళనకు గురి చేస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి, పూర్తిగా దెబ్బతిన్న రెయిలింగ్ స్థానంలో కొత్త రెయిలింగ్ ఏర్పాటు చేయాలని, పాక్షికంగా దెబ్బతిన్న రెయిలింగ్‌కు మరమ్మతులు చేపట్టి ప్రమాదాల బారిన పడకుండా కాపాడాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పర్యావరణానికి ముప్పు

● కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి



ఈ-వేస్ట్ ఖజానా పెట్టెను ఆవిష్కరించిన ఒప్పో, ఎస్‌ఆర్ఎం ప్రతినిధులు

మంగళగిరి సిటీ, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో (ఈ- వేస్ట్) పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని, వీటి వల్ల ఎదురయ్యే అనర్థాల గురించి ప్రజల్లో అవగాహన పెంచేందుకు యువత నడుం బిగించాలని కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి పిలుపునిచ్చారు. ప్రముఖ సెల్‌ఫోన్ల తయారీ సంస్థ ఒప్పో ఇండియాతో కలిసి ఏపీ ఎస్‌ఆర్ఎం యూనివర్సిటీ గురువారం ఈ-వేస్ట్‌పై ప్రత్యేక అవగాహనా సదస్సు నిర్వహించింది. పలు పాఠశాలల విద్యార్థులతోపాటు ఎన్విరాన్మెంటల్ సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థులు సదస్సుకు హాజరయ్యారు. ఈ-వేస్ట్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ విద్యార్థులు ప్రదర్శించిన దృశ్య రూపకాలు ఆకట్టుకున్నాయి. దృశ్య మాధ్యమ పద్ధతి ద్వారా వీడియో సందేశాన్ని పంపిన కలెక్టర్ నాగలక్ష్మి ఈ-వేస్ట్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు సమస్యను పరిష్కరించడంలో భాగస్వాములు కావాలని సూచించారు. ఏపీ ఎస్‌ఆర్ఎం, ఒప్పో కంపెనీలు దీని కోసం చొరవ తీసుకోవడం అభినందనీయమన్నారు. ఒప్పో ఇండియా ప్రజావ్యవహారాల విభాగాధిపతి రాకేశ్ భరద్వాజ్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సెల్‌ఫోన్ల తయారీలో రెండో స్థానంలో ఉన్న భారత్ ఈ-వేస్ట్ రీసైక్లింగ్‌లో వెనుకబడి ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఒప్పో సంస్థ రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ అనే మూడు సూత్రాలను పాటిస్తుందన్నారు. ఈ-వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఎక్కువ కాలం మన్నే చార్జర్లు, ఇతరత్రా గాడ్జెట్లను తయారు చేస్తున్నామని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా రోజుకు 50 మిలియన్ టన్నుల ఈ-వేస్ట్ పేరుకుపోతుందని, దీన్ని ఎప్పటికప్పుడు తగ్గించకపోతే పర్యావరణానికి పెను ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని ఆందోళన వెలిబుచ్చారు. అనంతరం ఈ-వేస్ట్ సేకరణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఖజానా పెట్టెను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఆర్ఎం ఇన్‌చార్జి వైస్‌చాన్సలర్ ఆచార్య భరద్వాజ్ శివకుమారన్, డీన్ సీవీ టామీ, ఎన్విరాన్మెంట్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి రంగభాష్యం, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డెబ్లినా దుత్త తదితరు లు పాల్గొన్నారు.

క్యాన్సర్‌ను ప్రాథమిక స్థాయిలో గుర్తిస్తే ఆరోగ్యం పదిలం

● వైద్యాధికారి లావణ్య



నుదురుపాడులో క్యాన్సర్ అవగాహన ర్యాలీలో పాల్గొన్న వైద్యులు, సిబ్బంది

పెదనందిపాడు, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): క్యాన్సర్ ని ప్రాథమిక స్థాయిలో గుర్తిస్తే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని వైద్యాధికారిని లావణ్య అన్నారు. జాతీయ క్యాన్సర్ అవగాహనా దినోత్సవంలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పెదనందిపాడులో క్యాన్సర్ పరీక్షలపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. క్యాన్సర్‌పై విజయం స్క్రీనింగ్‌తోనే సాధ్యం, ముందస్తు పరీక్ష క్యాన్సర్ నుంచి రక్ష, క్యాన్సర్ వ్యాధిపై నిర్లక్ష్యం వద్దు, వైద్యాధికారులను సంప్రదించాలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి లావణ్య మాట్లాడుతూ 18సంవత్సరాలు పైబడిన వారు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలని, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో పనిచేస్తున్న ఆరోగ్య సిబ్బంది ప్రతిఒక్కరికీ ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహిస్తారని దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్‌వో ప్రసాద్‌స్వామి, హెచ్‌ఈ సుప్రజ, ఎంపీహెచ్ఎస్ చెన్నయ్య, అరుంధతి, సిబ్బంది పాల్గొన్నారు.

కేన్సర్ నివారణపై అవగాహనా ర్యాలీ



మంగళగిరిలో క్యాన్సర్ అవగాహనా ర్యాలీ

మంగళగిరి, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): జాతీయ కేన్సర్ అవగాహనా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇందిరానగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. గణపతి నగర్‌లోని యూపీహెచ్‌సీ నుంచి ర్యాలీ ప్రారంభమైంది. వైద్యురాలు పీ అనూష మాట్లాడుతూ రాష్ట్రంలో ఏటా 70 వేల కొత్త కేన్సర్ కేసులు వస్తున్నాయని, వాటిలో 40వేల వరకు మరణాలు ఉంటున్నాయని చెప్పారు. ధూమపానం, మద్యానికి దూరంగా ఉండాలని, ప్రతి రోజు వ్యాయామం చేస్తూ మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎయిమ్స్ డాక్టర్ విష్ణు, ఏఎన్ఎంలు, ఆశాలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నుదురుపాడులో ర్యాలీ

ఫిరంగిపురం, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని నుదురుపాడు గ్రామంలో జాతీయ క్యాన్సర్ అవగాహన ర్యాలీ వైద్యాధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి పంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీ జరిగింది. వైద్యాధికారులు డాక్టర్ కరీనా బేగం, డాక్టర్ అనీగ్రేస్, సీహెచ్‌వో వెంకట లక్ష్మి, కొండపల్లి సుదర్శనరాజు, అబ్దుల్ రెహ్మాన్, ఖాజాబీ, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఓటర్ల జాబితా సవరణ క్యాంపులు

మంగళగిరి, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 9, 10, 23, 24 తేదీల్లో ముసాయిదా ఫోటో ఓటర్ల జాబితా-2025 సవరణ నిమిత్తం ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్టు మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారిణి ఎ.లక్ష్మీకుమారి తెలిపారు. సంబంధిత బీఎల్వోలు అన్ని పోలింగ్ కేంద్రాల్లో ముసాయిదా ఫొటో ఓటర్ల జాబితాతో అందుబాటులో ఉంటారని చెప్పారు. అన్ని అర్హతలు ఉండి ఓటర్ల జాబితాలో పేర్లు లేకపోతే ఫారం-6, పోలింగ్ కేంద్రం పరిధిలో మరణించిన వారు కానీ, అక్కడి నుంచి శాశ్వతంగా వలస వెళ్లిన వారు కానీ ఉన్నట్టయితే ఫారం-7, ఓటర్ల జాబితాలో పేరు ఉండి సవరణలు ఉన్నట్టయితే ఫారం-8, ప్రస్తుత ఓటర్ల జాబితాలో పేరు ఉండి ఓటును వేరే పోలింగ్ కేంద్రానికి బదిలీ చేయించుకోదలిస్తే ఫారం-8 (మైగ్రేషన్)ను పూర్తిచేసి అవసరమైన ధ్రువీకరణ పత్రాలను జత చేసి బీఎల్వోలకు అందజేయాలని సూచించారు. నియోజకవర్గ ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు.

14న జరిగే నిరసన కార్యక్రమం జయప్రదం చేయండి

తాడేపల్లి, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): తాడేపల్లి మండల కార్యాలయం వద్ద ఈ నెల 14న ఉదయం 10 గంటలకు జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఎం తాడేపల్లి పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గురువారం పోలకంపాడు పుష్కరకాలనీ వద్ద జరిగిన ప్రజాపోరు కార్య క్రమంలో ఆయన స్థానికులతో మాట్లాడారు. ప్రజాసమస్యల పరిష్కారానికి జరిగే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మేరీ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సైకోమెట్రి పరికరం కొనుగోలుకు రూ.1.20 లక్షల విరాళం

గుంటూరు మెడికల్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): గుంటూరు ప్రభుత్వ వైద్య బోధన ఆసుపత్రిలో అందుతున్న వైద్యసేవలపై సంతృప్తి చెందిన రోగి కుటుంబ సభ్యులు మానసిక వ్యాధుల విభాగంలో సైకోమెట్రి పరికరం కొనుగోలుకు రూ.1.20 లక్షల విరాళాన్ని గురువారం సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి ద్వారా సైకియాట్రి విభాగాధిపతి డాక్టర్ ఎన్ ఉమాజ్యోతికి అందజేశారు. గుంటూరు నగరానికి చెందిన ఒక మహిళ మానసిక వ్యాధితో బాధపడుతున్న తన కుమారైకు గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రి సైకియాట్రి విభాగంలో చికిత్స చేయించారు. జన్యువ్యాధితో కూడా బాధ పడుతున్న ఈ యువతికి తగిన చికిత్సలు అందించడంతో పాటు ప్రభుత్వపరమైన సాయానికి మెడికల్ బోర్డు ద్వారా డాక్టర్లు సర్టిఫికెట్ అందజేశారు. దీనిపై సంతృప్తి చెందిన రోగి తల్లి, వైద్యులకు తన కృతజ్ఞతలు తెలిపారు. మానసిక రోగుల చికిత్సల్లో వినియోగించే సైకోమెట్రి పరికరం కొనుగోలుకు తన వంతుగా రూ.1.20 లక్షల చెక్కును విరాళంగా అందజేశారు.

శివసాయి పథకం అమలును పరిశీలించిన కేంద్ర ఆర్మన్ టీమ్



ఏఎన్ఎంలతో మాట్లాడుతున్న కేంద్ర ఆర్మన్ సంస్థ సభ్యులు

ఫిరంగిపురం, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నుదురుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శివసాయి పథకం అమలును పరిశీలించేందుకు కేంద్ర ఆర్మన్ టీమ్ సభ్యులు గురువారం వచ్చారు. టీమ్ సభ్యులు మాట్లాడుతూ ఇంతకు ముందు వైద్యాధికారులకు ఈ పథకం ద్వారా శిక్షణ ఇచ్చామన్నారు. అలాగే ఏఎన్ఎంలకు కూడా శిక్షణ ఇచ్చామని, వారికి ఈ పథకం ఎంత వరకు ఉపయోగపడిందో తెలుసుకునేందుకు వచ్చామని వారు తెలిపారు. గర్భవతులు, బాలింతలు, బిడ్డలు ఆరోగ్యంగా ఉండేందుకు శివసాయి పథకాన్ని ఆర్మన్ సంస్థ ద్వారా చేపట్టామని వారు తెలిపారు. ఇంటిగ్రేటెడ్ హైరిస్క్ ప్రెగ్నెన్సీ ట్రాకింగ్ అండ్ మేనేజ్‌మెంట్ ద్వారా కుటుంబ నియంత్రణ, కుటుంబ సంక్షేమం, బీపీ, మధు మేహం, రక్తహీనత, నులి పురుగుల నివారణ, మాతా శిశు సంరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు?, ఈ పథకం ఎలా ఉపయోగపడుతుంది?, మీకు ఇంకా వీటిలో శిక్షణ కావాలా? అని ఏఎన్ఎంలను ప్రశ్నించారు. ఐతే ఏఎన్ఎంలు మళ్లీ స్పెషలిస్టు డాక్టర్లతో ఇంకా వివరంగా తెలపాలని వారు కోరారు. అంతేగాక కేంద్రం సభ్యులు, కేంద్ర ఆర్మన్ సభ్యులు, లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను వివరించారు. కార్యక్రమంలో ఆర్మన్ సంస్థ సభ్యులు, జార్జ్, డంకన్, డాక్టర్ సేతన్, వైద్యాధి కారులు కరీనా బేగం, చేగోటి ఆలీ బేక్, సూపర్‌వైజర్లు రెహ్మాన్, కొండపల్లి సుదర్శనరాజు, సీహెచ్‌వో ఎన్ వెంకటరమణ, వెంకటలక్ష్మి, అబ్దుల్ రెహ్మాన్, ఖాజాబీ, ఐదు పీహెచ్‌సీల ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

నూతన భవన సముదాయానికి రూ.6 లక్షల విరాళం

గుంటూరు(తూర్పు), నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): స్థానిక జేకేసీ కళాశాల రోడ్డులో కమ్మ జన సేవా సమితి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న వసతి భవన సముదాయంలో ఒక గదికి అయ్యే ఖర్చు రూ. 6 లక్షలను వై.సుబ్బయ్య, ఎస్‌న్ రామయ్య చారిటబుల్ ట్రస్ట్ తరపున కేజేసీసీ అధ్యక్షుడు డాక్టర్ యర్రా నాగేశ్వరరావు విరాళంగా ప్రకటించారు. గురువారం బృందావన్ గార్డెన్స్ కుందులరోడ్డులోని కమ్మ బాలికల వసతి గృహంలో కేజేఎస్ఎస్ అధ్యక్షుడు సామినేని కోటేశ్వరరావు, లైఫ్ టైమ్ చైర్మన్ నూతక్కి రామకృష్ణ ప్రసాదులకు ఆయన చెక్కును అందజేశారు.

రాజధాని రైతు ఇంటికెళ్లిన మంత్రి నారాయణ



రైతు అనుమోలు గాంధీ ఇంటికి వెళ్లి మాట్లాడుతున్న మంత్రి నారాయణ

విజయవాడ, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి నిర్మాణం కోసం భూ సమీకరణ కింద ఇంకా భూములివ్వాల్సిన రైతుల అనుమానాలను మున్సిపల్ మంత్రి నారాయణ వారిళ్లకే వెళ్లి నివృత్తి చేస్తున్నారు. అనంతరం వారి నుంచి అంగీకార పత్రాలు తీసుకుంటున్నారు. రాజధానిలో భూములు కలిగిన విజయవాడకు చెందిన రైతు అనుమోలు గాంధీ నివాసానికి మంత్రి నారాయణ గురువారం వెళ్లారు. భూ సమీకరణ కింద తీసుకునే భూముల్లో చేపడుతున్న పనుల గురించి మంత్రి వారికి వివరించారు. ప్రభుత్వం రాజధాని పునర్నిర్మాణానికి ఎంతో కష్టపడుతోందన్నారు. భూ సమీకరణలో వారికున్న అపోహలను నివృత్తి చేశారు. మంత్రితో పాటు సీఆర్‌డీఏ అడిషనల్ కమిషనర్ ప్రవీణ్ చంద్ పాల్గొన్నారు. ఇప్పటికే మంత్రి రాజధాని గ్రామాల్లో పలువురు రైతుల ఇళ్లకు స్వయంగా వెళ్లి భూ సమీకరణ అంగీకార పత్రాలను స్వీకరించారు.

అన్న క్యాంటీన్‌లకు ఉద్యోగి రూ.లక్ష విరాళం



సీఎం చంద్రబాబుకు లక్ష చెక్కును అందిస్తున్న ఘంటా లక్ష్మీనారాయణ

గుంటూరు, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): పేద వర్గాల కడుపు నిండేందుకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌లు విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ ఆరోగ్యశాఖ ఉద్యోగి ఘంటా లక్ష్మీనారాయణ రూ.లక్ష విరాళం అందించారు. ఈ మేరకు గురువారం రాజధాని ప్రాంతంలోని తాళ్లాయపాలెంలో జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబుకు లక్ష్మీనారాయణ చెక్కును అందజేశారు. తన తల్లిదండ్రులు వెంకట్రావు తులసమ్మల జ్ఞాపకార్థం అన్న క్యాంటీన్ల నిర్వహణకు తన వంతుగా లక్ష విరాళం ఇచ్చినట్లు ఆయన తెలి పారు. పెదపరిమి గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ ప్రస్తుతం తుళ్లూరు పీహెచ్‌సీలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం సదుద్దేశంతో ప్రారంభించిన అన్న క్యాంటీన్ల ద్వారా ప్రతిరోజు లక్షల మంది పేదలు తమ కడుపు నింపుకుంటున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రారంభించిన ఈ అన్న క్యాంటీన్లకు ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.



తుమ్మపూడికి చెందిన నూతన వధూవరులకు మంత్రి నారా లోకేశ్ పంపిన పెళ్లికానుకను టీడీపీ నాయకుల చేతుల మీదుగా గురువారం అందించారు. గ్రామానికి చెందిన ఓరుగంటి దుర్గారావు కుమార్తె నూతన వధూవరులు ఓరుగంటి నాగమణి, మహేష్‌బాబులకు పెళ్లికానుకను అందించిన వారిలో బుస్సా నాగరాజు, మన్నవ సాంబశివరావు, రాజు, వల్లభాపురం రాము, బుల్లిబాబు, తదితరులు పాల్గొన్నారు. ఎంపీటీసీ వాసిరెడ్డి శ్రీలక్ష్మి, టీడీపీ గ్రామ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ నర్రా శ్రీనివాసరావులు వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. (దుగ్గిరాల, ఆంధ్రజ్యోతి)

ప్రజలపై విద్యుత్ భారాన్ని ఉపసంహరించాలి

● సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జంగాల అజయ్‌కుమార్



మంగళగిరిలో విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా చేస్తున్న సీపీఐ నేతలు

మంగళగిరి, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): ప్రజలపై విద్యుత్ భారాలను మోపకుండా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జంగాల అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. విద్యుత్ భారం మోపడాన్ని నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం మంగళగిరి ఘాట్ రోడ్డులోని విద్యుత్ ఉపకేంద్రం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడవక ముందే రాష్ట్ర ప్రజలపై రూ.6.72 వేల కోట్ల విద్యుత్ భారం వేసేందుకు సమాయత్తమైందని విమర్శించారు. విద్యుత్ సర్దుబాటు చార్జీల భారాన్ని ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, మండల కార్యదర్శి జాలాది జాన్‌బాబు, నేతలు నందం బ్రహ్మేశ్వరరావు, చిన్ని సత్యనారాయణ, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పును అమలు చేయాలి



దీక్షలో పాల్గొన్న ఏసీసీ సిమెంటు ఫ్యాక్టరీ కార్మికులు

తాడేపల్లి టౌన్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఏసీసీ సిమెంటు ఫ్యాక్టరీ యాజమాన్యం న్యాయస్థానాల తీర్పులను గౌరవించి తమకు న్యాయం చేయాలని ఏసీసీ సిమెంటు ఫ్యాక్టరీ యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ కోరా రు. న్యాయంగా తమకు రావాల్సిన నష్టపరిహారం ఇవ్వాలని సిమెంటు ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న ఆందోళన గురువారం పదో రోజుకు చేరుకొంది. ఈ సందర్భంగా దీక్షా శిబిరంలో కార్మికులనుద్దేశించి స్టీవెన్ మాట్లాడుతూ తాము మనుషులమనే విషయాన్ని యాజమాన్యం గుర్తించాలని కోరారు. తమ కష్టానికి తగ్గ ప్రతిఫలం అడుగుతున్నాం తప్ప భిక్ష అడగడం లేదని స్పష్టం చేశారు. 33 ఏళ్ల క్రితం అక్రమంగా లాకౌట్ చేసిన కంపెనీ యాజమాన్యం ఆ నెల పని చేసిన కార్మికులకు కూడా జీతాలివ్వకుండా ఇబ్బంది పెట్టిందని వ్యాఖ్యానించారు. సమస్య పరిష్కారమయ్యే వరకు ఆందోళన చేస్తామన్నారు. ఈ దీక్షా శిబిరంలో కూరపాటి స్టీవెన్, అంకయ్య, ఆశీర్వాదం, సూరి, నవనీతం, రమాదేవి, ఇమాంబీ, శారద, సుబ్బారావు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

జేకేసీ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వేడుకల్లో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

గుంటూరు(విద్య), నవంబరు 7(ఆంధ్రజ్యోతి): నాలుగు దశాబ్దాల తరువాత జేకేసీ కళాశాల పూర్వ విద్యార్థులు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం వేడుకగా సాగింది. గురువారం స్థానిక పలకలూరు రోడ్డులోని గుంటూరు క్లబ్‌లో నిర్వహించిన ఈ సమ్మేళనానికి 1977- 1980 సంవత్సరాల్లో జేకేసీ కళాశాలలో బీకాం(బి సెక్షన్) చదివిన పూర్వ విద్యార్థులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. 'ఓల్డ్ ఫ్రెండ్స్ న్యూ మెమరీస్' పేరుతో నిర్వహించిన అపూర్వ సమ్మేళానికి రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. తమకు పాఠాలు బోధించిన అధ్యాపకులు శర్మ, గోగినేని సాంబశివరావు, కొడాలి సాంబశివరావు, సింహాచలం తదితరుల్ని ఘనంగా సత్కరించారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

భవానికి హిందీ మాధ్యమలో సర్వప్రథమం



తెనాలి అర్బన్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): హిందీ ప్రేమీ మండలిలో శిక్షణ పొందుతున్న విద్యార్థిని రాసంశెట్టి పూజితగోవర్ధన భవానీకి మాధ్యమ పరీక్షలో సర్వ ప్రథమంగా ఉత్తీర్ణురాలయ్యింది. హిందీ మహాసభ కార్యదర్శి జానకి ఈ విషయాన్ని ప్రకటించారు. హిందీలో ప్రతిభ కనబరిచిన భవానిని కమిటీ అధ్యక్షుడు డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి, కార్యదర్శి ఈలపోలు శ్రీనివాసరావులు అభినందించారు.



క్రైమ్ జోన్

ఇంటి అద్దె పేరుతో వచ్చి వృద్ధురాలి మెడలో గొలుసు చోరీ

పెదకాకాని, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఇల్లు అద్దెకు కావాలని వచ్చి వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు లాక్కొని వెళ్లిన సంఘటన మండల పరిధిలోని కొప్పురావూరులో గురువారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కొప్పురావూరు గ్రామానికి చెందిన బుర్ర సుజాత అనే వృద్ధురాలు ఇంటికి గుర్తు తెలియని వ్యక్తి వచ్చి తనకు ఇల్లు అద్దెకు కావాలని పరిచయం చేసుకున్నాడు. తాను పోస్ట్ ఆఫీస్‌లో పనిచేస్తున్నానని, తన భార్య ఓ స్కూల్ టీచర్‌గా పని చేస్తుందని నమ్మబలికించి ఆ వృద్ధురాలు మెడలో ఉన్న బంగారు గొలుసు లాక్కొని పారిపోయాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెదకాకాని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

● న్యాయమూర్తి శ్రీనివాసులు

తెనాలి క్రైం, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): డిసెంబరు 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ డి.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. గురువారం కోర్టు హాలులో పట్టణ న్యాయవాదుల సమావేశం నిర్వహించారు. ఈ సందరంగా శ్రీనివాసులు మాట్లాడుతూ మధ్యవర్తుల ద్వారా కూర్చుని పరిష్కరించుకోగల చిన్నచిన్న కేసులలో కూడా ఎక్కువమంది కోర్టులకు వచ్చి విలువైన కాలం, ధనం నష్టపోతున్నారన్నారు. ఇది కోర్టులపై భారం పెంచుతోందని, ఇలాంటి విషయాలలో కక్షిదారులు సమన్వయంతో వ్యవహరించి సామరస్యంగా కేసులు పరిష్కరించుకోవడానికి జాతీయ లోక్ అదాలత్ తోడ్పడుతుందన్నారు. డిసెంబరు 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసుల పరిష్కార దిశగా కక్షిదారులకు అవగాహన కల్పించాలని న్యాయమూర్తి కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు, బేతాళ ప్రభాకర్, హరిదాసు గౌరీశంకర్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసర కిట్ల పంపిణీ

తెనాలి, మారీసుపేట, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): స్థానిక యడ్ల లింగయ్య కాలనీలో గురువారం దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో జిల్లా సిటీ కో ఆర్డినేటర్ రవితేజ పేదలకు నిత్యావసర కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి తమ సంస్థ కృషి చేస్తుందన్నారు. పేదలకు 13రకాల నిత్యావసర కిట్లను 130 కుటుంబాల వారికి పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ సిటీ కోఆర్డినేటర్ రాజశేఖర్, రమేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాంటిస్సోరి స్కూల్‌లో విజ్ఞాన ప్రదర్శన

తెనాలి అర్బన్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మాంటిస్సోరి స్కూల్‌లో గురువారం విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన పలు రకాల చిత్రాలు, నమూనాలను ప్రదర్శించారు. ప్రదర్శనను స్కూల్ కరస్పాండెంట్ జేమ్స్ మోర్లే ప్రారంభించి మాట్లాడుతూ, విద్యార్థులలో దాగి వున్న సృజనాత్మకత శక్తిని వెలికి తీసేందుకు ప్రదర్శనలు దోహదపడుతాయన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో విద్యార్థులు ముందుండేలా ప్రదర్శనలు దోహదపడతాయని చెప్పారు. విద్యార్థులు రూపొందించిన పలు చిత్రాలు, నమూనాలు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. వైస్ ప్రిన్సిపల్ విజయకుమారి, ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

తెనాలి, మారీసుపేట, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని శ్రీవెంకటేశ్వర యోగా సేవా కేంద్రం సభ్యులు నిర్వహించారు. స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని మహాత్మాగాంధీ ఆశ్రమంలో గురువారం ఎస్వీ యోగా సభ్యులు ఇంత హేయకుమార్‌రెడ్డి, పద్మలతల మనుమడు చిరసాని వివిన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లను పంపిణీ చేసి ఆహారాన్ని అందించారు. కార్యక్రమంలో ఎస్వీ యోగా కన్వీనర్ ముద్దాభక్తుని రమణయ్య, అనూష, ఏసుబాబు, మాణిక్యారావు, ఆశ్రమ నిర్వాహకులు వజ్రాల రామలింగాచారి, కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.


జేకేసీ కళాశాల విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

గుంటూరు (విద్య), నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): నాలుగు దశాబ్దాల తరువాత జేకేసీ కళాశాల పూర్వ విద్యార్థులు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం వేడుకగా సాగింది. గురువారం స్థానిక పలకలూరు రోడ్డులోని గుంటూరు క్లబ్‌లో నిర్వహించిన ఈ సమ్మేళనానికి 1977-1980 సంవత్సరాల్లో జేకేసీ కళాశాలలో బీకాం (బీ సెక్షన్) చదివిన పూర్వ పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. 'ఓల్డ్ ఫ్రెండ్స్ న్యూ మెమరీస్' పేరుతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. తమకు పాఠాలు బోధించిన అధ్యాపకులు శర్మ, గోగినేని సాంబశివరావు, కొడాలి సాంబశివరావు, సింహాచలం తదితరుల్ని ఘనంగా సత్కరించారు.

శిథిలావస్థలో కల్వర్టులు, వంతెనలు

● ప్రధాన రహదారుల్లో బ్రిటీష్ పరిపాలనా కాలం నాటి నిర్మాణాలు

● రోడ్ల దుస్థితిని పట్టించుకోని ఆర్అండ్‌బీ అధికారులు



తూములూరులో పూర్తిగా దెబ్బతిన్న వంతెన



చివలూరు సమీపంలో శిథిలావస్థలో ఉన్న కల్వర్టు

కొల్లిపర, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): డెల్టా ప్రాంతంలో ఆర్అండ్‌బీ రోడ్లపై పలు చోట్ల ఏర్పాటుచేసిన వంతెనలు, కల్వర్టులు శిథిలావస్థకు చేరుకున్నాయి. బ్రిటీషు పాలనా కాలంలో నిర్మించిన వంతెనలు, కల్వర్టులు కావడంతో ఎప్పుడు కూలిపోతాయోమోనని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. వంతెనలకు, కల్వర్టులకు ఏర్పాటు చేసిన సైడ్‌వాల్స్ పూర్తిగా దెబ్బతినడంతో పాటు ఇరుపక్కలా ఏర్పాటు చేసిన గోడలు కూడా నెర్రెలు ఇచ్చాయి. అడుగుభాగాన ఏర్పాటుచేసిన చువ్వలు కూడా బయటపడ్డాయి. ఆర్ అండ్‌బీ అధికారులు తూతూ మంత్రంగా మరమ్మతులు చేపట్టారేగాని వాటి నిర్మాణాలు గురించి పట్టించుకోకపోవడంతో ఎప్పుడు కూలిపోతాయోమోనని గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు. వీటిపై ప్రయాణం చేయాలంటేనే వాహనదారులు భయపడుతున్నారు. వంతెనలు, కల్వర్టులు దెబ్బతిని సుమారు 23 సంవత్సరాలు కావస్తున్నా పట్టించుకున్న నాథుడే కరువయ్యారని గ్రామస్తులు వాపోతున్నారు. కొల్లిపర మండల పరిధిలో హనుమాన్‌పాలెం నుంచి నందివెలుగు వెళ్లే ప్రధానరహదారిలో కొల్లిపర, చివలూరు, సిరిపురం, అత్తోట తదితర గ్రామాల పరిధిలో పంట కాల్వలపై ఏర్పాటుచేసిన కల్వర్టులతో పాటు తూములూరు సమీపంలో బూతుమిల్లి కాల్వపై ఏర్పాటుచేసిన వంతెన దెబ్బతిన్నాయి. వంతెనకు, కల్వర్టులకు ఏర్పాటు చేసిన గోడలు కుంగిపోవడంతో పాటు శ్లాబ్ అడుగుభాగాన చువ్వలు బయటపడ్డాయి. శిథిలావస్థకు చేరుకున్న కల్వర్టులకు ఆర్అండ్‌బీ అధికారులు నామమాత్రంగా సైడ్‌వాల్స్‌ను నాణ్యత లోపంగా ఏర్పాటు చేయడంతో పలు చోట్ల దెబ్బతిన్నాయి. కల్వర్టులకు ఏర్పాటుచేసిన గోడలు కూడా బీటలువారాయి. కల్వర్టులు, వంతెన పరిస్థితి గురించి అనేక పర్యాయాలు అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్త చేస్తున్నారు. రైతులకు, ప్రజలకు ఎంతోగానో ఉపయోగపడే కల్వర్టులు, తూములూరు సమీపంలో బూతుమిల్లి కాల్వపై వంతెన నిర్మాణం గురించి అధికారులు తగిన శ్రద్ధ తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

సొసైటీ భూముల్లో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

● ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు



లంక భూముల్లో వరదలకు దెబ్బతిన్ని విద్యుత్ మోటార్లను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

కొల్లిపర, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): కృష్ణానదికి వచ్చిన వరదల కారణంగా సొసైటీ భూముల్లో సాగుచేసిన రైతులు, కౌలు రైతులు పూర్తిగా నష్టపోయారని వారికి ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం నుంచి రాలేదని ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు అన్నారు. గురువారం మండల పరిధిలోని అన్నవరంలంక, కొత్తూరులంక గ్రామాల్లో రైతు సంఘం నాయకులు పర్యటించారు. వరదలకు దెబ్బతిన్న విద్యుత్ మోటార్లను పరిశీలించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ సొసైటీ భూముల్లో పంటలు దెబ్బతిన్న రైతులను కూడా ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. వరదల కారణంగా విజయవాడలో స్కూటర్లకు, ఆటోలుకు, కార్లకు నష్టపరిహారం ఇచ్చిన ప్రభుత్వం లంక భూముల్లో ఉన్న విద్యుత్ మోటార్లు, అయిల్ ఇంజన్లు పూర్తిగా దెబ్బతిన్నాయని ఇప్పటివరకు వాటి నష్టపరిహారం ప్రకటించకపోవడం దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి, కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి కోటా చంద్రశేఖర్, రైతు సంఘం నాయకులు పందిరి సుబ్బారావు, శ్రీనివాసరావు, పందిపాటి యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



వినతి పత్రం అందచేస్తున్న 104 వైద్య సిబ్బంది

చేబ్రోలు, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): 104 వాహన ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఉద్యోగులు వినతిపత్రం సమర్పించారు. తమకు మూడు నెలలుగా వేతనాలు అందించకపోవటం వల్ల కుటుంబ జీవనం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా నిర్వహించి ప్రజాధనం వృథాకాకుండా కాపాడాలని కోరారు. 2020 తర్వాత విధులో చేరిన డ్రైవర్, డీఈవోకు జీవో 7 ద్వారా వేతనాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూళ్లచేసిన పీఎఫ్ చెల్లించాలని డిమాండ్ చేశారు. 74మంది సీనియర్ డ్రైవర్లకు శ్లాబ్ అమలు చేయాలన్నారు. ఉద్యోగులకు మెడికల్ ఇన్సూరెన్స్ చేయించటంతోపాటు యాజమాన్యం నుంచి రావాల్సిన బకాయిలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని 104 వాహన సిబ్బంది వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సీహెచ్ శైలజ వాహన సిబ్బంది పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీచేస్తున్న ఎంఈవో సాల్మన్‌రాజు

మధ్యాహ్న భోజనం పథకంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

● ఎంఈవో సాల్మన్‌రాజు

కొల్లిపర, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): మధ్యాహ్న భోజనం పథకంపై పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంఈవో సాల్మన్‌రాజు అన్నారు. గురువారం మండల పరిధిలోని హనుమాన్‌పాలెం, బొమ్మువానిపాలెం గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను ఎంఈవో ఆకస్మికగా తనిఖీచేశారు. రికార్డులను, మధ్యాహ్న భోజన పథకాన్ని, బోధనపై విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించి ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సాల్మన్‌రాజు మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం విషయంలో ఏజెన్సీ నిర్వాహకులు ఆ జాగ్రత్త వహిస్తే తగినచర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించాలన్నారు. విద్యార్థుల ప్రగతిపై ప్రతి నెల తల్లిదండ్రులతో చర్చించాలన్నారు. పాఠశాలల్లో పారిశుధ్యంపై తగిన శ్రద్ధ తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు.



అంబేడ్కర్ పార్క్‌లో జిమ్ పరికరాలను పరీక్షిస్తున్న కమిషనర్ రమేష్ బాబు

పార్కులను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతాం: కమిషనర్

పొన్నూరు టౌన్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): పార్కులను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు పాటుపడతామని మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ల రమేష్ బాబు అన్నారు. పట్టణంలోని పార్క్ 23వ వార్డులో అంబేద్కర్ పార్కును గురువారం కమిషనర్ పరిశీలించారు. పార్క్‌లోని పచ్చదనం పెంపొందించాలని సూచించారు. పార్క్‌లో ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్ పరికరాలను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం 19వ వార్డు యానాది కాలనీలో పర్యటించి పారిశుధ్యం తాగునీటి సరఫరా గురించి ఆరా తీసారు. స్థానికులను కలుసుకుని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అలాగే జీబీసీ రోడ్డులో పర్యటించి రోడ్డు వెంట తొలగిస్తున్న వ్యర్థాలు, మట్టి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న రోటరీక్లబ్ సభ్యులు

వైద్యపరీక్షలను సద్వినియోగం చేసుకోండి

● రోటరీ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాసరావు

తెనాలి మారీసుపేట, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): రోటరీ క్లబ్ తెనాలి, ఏషియన్ వాస్కులర్ హాస్పటల్స్ హైదరాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 10న నిర్వహించనున్న ఉచిత రక్తనాళాల వైద్యపరీక్షల శిబిరాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని రోటరీ క్లబ్ తెనాలి అధ్యక్షుడు శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక రోటరీ క్లబ్ కార్యాలయంలో ఉచిత వైద్యశిబిరానికి సంబంధించిన కరపత్రాలను క్లబ్ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10గంటలకు బస్టాండ్ సమీపంలోని ఈగల్ రెస్టారెంట్ వద్ద వైద్యశిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. రక్తనాళాల వైకల్యం, లోతైన శిరరక్తం గడ్డ కట్టడం వంటి వారికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బయట ఈ పరీక్షలకు దాదాపుగా రూ.5000వరకూ ఖర్చు అవుతుందని పేదల కోసం దీనిని పూర్తి ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. అనారోగ్య సమస్యలున్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు కన్నెగంటి మురళీకృష్ణ, ఈదర వెంకటపూర్ణచంద్, నల్లూరి వెంకటేశ్వరరావు, ప్రవీణ్, ఉపేంద్ర, మహేష్, ఏషియన్ వాస్కులర్ హాస్పటల్ స్టేట్ మార్కెటింగ్ హెడ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

డ్రెయిన్‌లో వ్యర్థాలను తొలగించండి

● అసిస్టెంటు కమిషనర్ లక్ష్మీపతిరావు



పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్న అసిస్టెంటు కమిషనర్ లక్ష్మీపతిరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నజీర్ తదితరులు

తెనాలి, మారీసుపేట, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): డ్రెయిన్‌లలోని వ్యర్థాలను తొలగించండని పారిశుధ్య కార్మికులను పట్టణ మున్సిపల్ అసిస్టెంటు కమిషనర్ లక్ష్మీపతిరావు సూచించారు. పట్టణంలోని 29, 30వ వార్డులలో గురువారం పారిశుధ్య పనులను పురపాలక సంఘ అసిస్టెంటు కమిషనర్ లక్ష్మీపతిరావు క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులను డ్రెయిన్‌లలోని వ్యర్థాలను తొలగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు ప్రజలు వ్యర్థాలను, చెత్తను డ్రెయిన్‌లలో వేయరాదన్నారు. మురుగు కాల్వలలో వ్యర్థాలను వేయడం వలన మురుగు నీటి పారుదల ఆగిపోతుందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నజీర్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేజేఎస్ఎస్ భవన సముదాయానికి రూ.6 లక్షల విరాళం

గుంటూరు (తూర్పు), నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): స్థానిక జేకేసీ కళాశాల రోడ్డు లోకమ్మ జన సేవా సమితి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న వసతి భవన సముదాయంలో ఒక గదికి అయ్యే ఖర్చు రూ.6 లక్షలను వై సుబ్బయ్య, ఎస్ఎన్ రామయ్య చారిటబుల్ ట్రస్ట్ తరుపున కేబీసీ అధ్యక్షుడు డాక్టర్ యర్రా నాగేశ్వరరావు విరాళంగా ప్రకటించారు. గురువారం స్థానిక బృందావన్ గార్డెన్స్, కుందులరోడ్డులోని కమ్మ బాలికల వసతి గృహంలో కేజేఎస్ఎస్ అధ్యక్షుడు సామినేని కోటేశ్వరరావు, లైఫ్ టైమ్ చైర్మన్ నూతక్కి రామకృష్ణ ప్రసాదులకు ఆయన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ యర్రా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆడపిల్లల విద్యకు కృషి చేస్తున్న కమ్మ జన సేవా సమితి సేవలు అభినందనీయమని అన్నారు. నూతక్కి రామకృష్ణప్రసాదు మాట్లాడుతూ విద్యార్థినుల నుంచి వస్తున్న దరఖాస్తులకు ఇక్కడ వసతి సరిపోనందున నూతన భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. నూతన భవన నిర్మాణానికి దాతలు మరింతగా ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలతో రైతులకు మేలు

● ఏవో ప్రేమసాగర్



తెనాలి రూరల్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): సాగు ప్రారంభించే ముందు భూమిలో పోషకలోపాలను ముందుగా తెలుసుకునేందుకు భూసార పరీక్షలు ఎంతగానో మేలు చేస్తాయని మండల వ్యవసాయాధికారి జి.ప్రేమసాగర్ తెలిపారు. వ్యవసాయంలో భూసార పరీక్షలు వాటి ప్రయోజనాలపై ఆంధ్యజ్యోతితో మాట్లాడిన వివరాలు.



ఫటా ఫట్

ప్రశ్న: భూసార పరీక్షలు అంటే ఏమిటి?

జవాబు: నేలలో సహజంగా ఉండే పోషకపదార్థాలు ఏ మోతాదులో ఉన్నాయి. పంటలకు సమపాళ్లలో అందుతాయా లేదా అనే విషయాలను ముందుగా గుర్తించడమే భూసార పరీక్ష.

ప్ర: భూసార పరీక్షకు మట్టిని ఏ విధంగా సేకరిస్తారు?

జ: సాగుచేపట్టబోయే భూమిలో మట్టి నమూనాలను సేకరిస్తాం. అందుకు పంట భూమిలో త్రిభుజాకారంలో 15-20 సెంమీ వరకూ పారతో గుంటతీసి అందులో పైపొర నుండి కింద వరకూ ఒకపక్కగా మట్టిని సేకరిస్తాం. ఎకరానికి 8-10చోట్ల ఈ విధంగా మట్టి సేకరించి దానిని మొత్తం కలిపి 4భాగాలుగా చేస్తాం. అందులో ఎదుటి భాగాలు తీసుకుని మిగితాభాగాలు తీసివేస్తాం. ఈ విధంగా మట్టి 1కిలో వచ్చేవరకూ ఉంచి దానిని పరీక్షకు వినియోగిస్తాం.

ప్ర: పరీక్షకు సేకరించిన నమూనాల ఫలితాలు ఎన్నిరోజుల్లో వెల్లడిస్తారు?

జ: మట్టి నమూనాలను గుంటూరు సాయిల్ టెస్ట్ ల్యాబోరేటరీకి పంపడం జరుగుతుంది. అక్కడ పరీక్షించేందుకు దాదాపుగా 10-20 రోజులు పడుతుంది. ఫలితాలను సాయిల్‌టెస్ట్ ప్రత్యేక యాప్ ద్వారా సంబంధిత వ్యవసాయాధికారికి, సిబ్బందికి అందుతుంది. తదనంతరం రైతులకు వెల్లడిస్తాం.

ప్ర: ఏ సీజన్లో భూసార పరీక్షలు చేయించేందుకు అనువుగా ఉంటుంది?

జ: మే, జూన్ నెలలో భూసార పరీక్షలకు అనువైన సమయంగా చెప్పవచ్చు. ఆ సమయంలో గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల ద్వారా సిబ్బంది రైతుల పేర్లు నమోదు చేసి శాంపిల్స్ సేకరిస్తారు.

ప్ర: భూసార పరీక్షలో లోపాలు గుర్తిస్తే ఏ విధంగా అధిగమిస్తారు?

జ: పరీక్ష ఫలితాల్లో పొటాషియం, జింక్ వంటి లోపాలు ఎక్కువగా కనిపిస్తాయి. వాటి నివారణకు ప్రభుత్వం ద్వారా రాయితీపై పోషకాలను రైతులకు అందించి సమపాళల్లో భూమిలో కలయపెట్టిస్తాం.



ఎన్జీరంగా స్మృతివనం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

ప్రజా సేవకుడు ఎన్జీరంగాకు ఘన నివాళి

పొన్నూరు టౌన్, నవంబరు7 (ఆంధ్రజ్యోతి): ఆచార్య ఎన్జీరంగా ప్రజాసేవకే అంకితం అయ్యారని పొన్నూరు పట్టణాభివృద్ధి కన్వీనర్ షేక్ యాసిన్ బాబా కొనియాడారు. గురువారం ఆచార్య ఎన్జీరంగా 124వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని రంగా స్మృతివనం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే పట్టణంలోని ఎన్జీరంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ ఆచార్య ఎన్జీరంగా పొన్నూరు ప్రాంతవాసి కావటం ఈ ప్రాంతానికే గర్వకారణం అన్నారు. విదేశాల్లో విద్యను అభ్యసించి ఆచార్యుడిగా పనిచేస్తూ మహాత్మగాంధీ పిలుపుతో స్వాతంత్ర్య ఉద్యమంలోకి రంగా అడుగుపెట్టారని గుర్తు చేసుకున్నారు. పిల్లలు కంటే స్వార్థం పెరుగుతందని పిల్లలను కనకుండా దేశ స్వాతంత్ర ఉద్యమానికి తన జీవితాన్ని త్యాగంచేసిన మహనీయుడు రంగా అని కొనియాడారు. 60ఏళ్లపాటు పార్లమెంట్ ఉభయ సభలకు ప్రాతినిధ్యం వహించి గిన్నిస్‌బుక్‌లోకి ఎక్కిన ఘనత రంగా దన్నారు. కార్యక్రమంలో పట్టణానికి చెందిన ప్రముఖులు ఎన్జీరంగా జయంతోత్సవ కమిటి నాయకులు వెలగ సుబ్బారావు, రామినేని కిషోర్ బాబు, నన్నపననేని ప్రభాకరరావు, జానకిబాబు, నన్నపనేని బాలకృష్ణ తదితరులతో పాటు మానవతా సంస్థ ప్రతినిధులు రంగా అభిమానులు, కుటుంబ సభ్యులు నివాళులు అర్పించారు.



వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులను అభినందిస్తున్న పీబీఎన్ కళాశాల నిర్వాహకులు

వెయిట్ లిఫ్టింగ్‌లో పీబీఎన్ విద్యార్థులకు స్వర్ణ పతకాలు

పొన్నూరుటౌన్, నవంబరు7 (ఆంధ్రజ్యోతి): వెయిట్ లిఫ్టింగ్ పోటీలో పీబీఎన్ కళాశాల విద్యార్థులకు స్వర్ణ పతకాలు లభించినట్లు కళాశాల పిన్సిపాల్ డాక్టర్ ఎన్.శివకుమారి తెలిపారు. విద్యార్థుల అభినందన కార్యక్రమంలో గురువారం కళాశాలలో జరిగింది. ఈ నెల 6వ తేదీన నాగార్జున యూనివర్సిటీలో జరిగిన ఇంటర్ కాలేజ్ కాంపిటీషన్స్‌లో కళాశాలకు చెందిన ప్రథమ సంవత్సరం బీకాం విద్యార్థులు వెయిట్ లిఫ్టింగ్ పోటీలో రాణిస్తున్నారు. విద్యార్థులు కె శ్రీను 89కిలోల విభాగంలో 285 కిలోల బరువును, 102కిలోల విభాగంలో సీహెచ్ వంశీ 262కిలోలను, 61 కేజీల విభాగంలో బి.మౌలాలి 247 కిలోల బరువులను ఎత్తి అంతర కళాశాల పోటీల్లో స్వర్ణ పతకాలు సాధించారన్నారు. బి మౌలాలి బెస్ట్‌లిఫ్టర్ అవార్డును అందుకున్నాడు. అలాగే 96 కిలోల విభాగంలో సీహెచ్ వెంకటేష్ 245 కిలోల బరువును ఎత్తి బ్రాంజ్‌మెడల్‌ను సాధించారు. ఈ విద్యార్థులను కళాశాల ప్రెసిడెంట్ కెప్టెన్ ఎన్.అంకప్పచౌదరి, కార్యదర్శి ఎన్.అన్నారావు, పిన్సిపాల్ డాక్టర్ ఎన్.శివ కుమారి, ఫిజికల్ డైరెక్టర్ కె భానుప్రసాద్ అధ్యాపకులు సహ విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ పతకాలు సాధించిన విద్యార్థులు ఇంటర్ యూనివర్సిటీ సౌత్ వెస్ట్ జోన్ కాంపిటీషన్స్‌కు ఎంపికయ్యారు.

స్కౌట్ దుర్గారావుకు రాజ్యపురస్కార్ అవార్డు



గవర్నర్ నుంచి రాజ్య పురస్కార్ అవార్డును అందుకుంటున్న తోట దుర్గారావు

పొన్నూరు టౌన్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): పొన్నూరుకు చెందిన ప్రభుత్వ పాఠశాల స్కౌట్ విద్యార్థి తోట దుర్గారావు రాజ్య పురస్కార స్కౌట్ అవార్డును అందుకున్నాడు. విజయవాడలో రాజ్‌భవన్‌లో గురువారం భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ 75వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గవర్నర్ అబ్దుల్ నజీర్ సమక్షంలో జరిగాయి. పట్టణంలోని శ్రీరామ మున్సిపల్ హైస్కూల్‌కు చెందిన 8వ తరగతి చదువుతున్న తోట దుర్గారావు భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగంలో రాణిస్తున్నారు. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన రాష్ట్రంలోని 10మంది స్కౌట్ విద్యార్థులను రాజ్యపురస్కార అవార్డులకు ఎంపికచేశారు. గుంటూరు జిల్లా నుంచి శ్రీరామ మున్సిపల్ హైస్కూల్‌కు చెందిన తోట దుర్గారావు ఈ రాజ్య పురస్కారానికి ఎంపికయ్యాడు. దుర్గారావుకు గవర్నర్ అబ్దుల్ నజీబ్ రాజ్యపురస్కార అవార్డుతోపాటు ధృవీకరణ పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా దుర్గారావును పాఠశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కాకుమాను లాజర్ బాబు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

బంగారం చోరీ

రెంటచింతల, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): మంచికల్లులో గురువారం రాత్రి చోరీ జరిగింది. సేకరించిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన శీలంనేని అనంతరామయ్య మంగమ్మ దంపతులు తమ కుమారుడు గోపి వివాహం సందర్భంగా పెళ్లి కార్డులను పంచడానికి ఇతర గ్రామాలకు వెళ్లారు. గురువారం రాత్రి ఇంటికి రాగా తలుపులు తీసి ఉన్నాయి. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాను పగులగొట్టి అందులో ఉంచిన 16 శౌరీల బంగారం అపహరణకు గురైనట్లు గుర్తించారు. దీనివిలువ సుమారు రూ.5 లక్షల వరకు ఉంది.